తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 23 జనవరి 2025 | పేజీలు-20

అర్హులైన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ పథకాలు

**స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి):**

పూర్తి పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభల రెండో రోజులో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బ్రహ్మంగారి వీధిలో వార్డ్ సభ నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల - మిగతా2లో

# మక్తల్ నియోజకవర్గానికి వరాలు కురిపించిన మంత్రి





**మక్తల్ నియోజకవర్గ కేంద్రాన్ని చూస్తేనే తెలుస్తుంది గత ప్రభుత్వ పాలన**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 22 (ప్రజా జ్యోతి):**

ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, పార్టీలు,వర్గాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలకు అర్హులకు అమలు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నిరుపేదలను కాపాడుకోవాలని తపన తమ ప్రభుత్వానిదన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతన 150 పడకల ఆసుపత్రి భవనానికి

- మిగతా2లో

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

# నిరంతర ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు**





**సంగారెడ్డి, జనవరి 22, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి**

జిల్లాలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం చౌటకూర్ మండలం బద్రి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, మునిపల్లి మండలంలో బుధేరా గ్రామంలో అదనపుకల్లెక్టర్ చంద్రశేఖర్ లు వేరువేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభలలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం - మిగతా2లో

# మఖ్తల్ నియోజకవర్గానికి వరాలు కురిపించిన మంత్రి

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో కలిసి స్థల పరిశీలన చేసి భూమి పూజ చేశారు. మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. అంతకు ముందు మంత్రికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్, డిఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి పుష్ప గుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ డయాలసిస్ వ్యాధితో చికిత్స కు వచ్చిన రోగులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గతంలో గ్రామ సభలు నిర్వహించలేని దుస్థితి ఉండేదని, ఇప్పుడు ఏకంగా మంత్రి ని ఆహ్వానించి, జిల్లా కలెక్టర్, ఎస్పీ పిలిచి గ్రామసభ నిర్వహిస్తున్నామని చెప్పారు. మీరు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. కాచ్ వార్ గ్రామానికి గత ఏడాది పాలన లో ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల జాబితాను గణాంకాలతో ఎమ్మెల్యే సభలో వివరించారు. కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాల కంటే మఖ్తల్ నియోజకవర్గంలో అత్యధికంగా రూ. 3.41 కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని చెప్పారు. గ్రామానికి పంచాయతీ భవనాన్ని నిర్మించి ఇస్తామన్నారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందవద్దని, గ్రామంలో వందకు వంద శాతం ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందజేస్తామన్నారు. కాచ్ వార్ కి పెద్ద ఎత్తున ఇల్లు ఇస్తాం అన్నారు. గ్రామ యువత, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులందరికీ పథకాలను వర్తింప చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి కలెక్టర్ అనుమతితో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో మక్తల్ కు కోర్టు వస్తుందని, డిగ్రీ కాలేజ్ ఏర్పాటయిందని తెలిపారు. ప్రజలు ఓట్లు వేస్తేనే తాను ఎమ్మెల్యే అయ్యానని చెప్పారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో మక్తల్ రాతను మారుస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ఇంతవరకు 30 పడకల ఆసుపత్రి ఉండడం దురదృష్టకరమన్నారు. వెనకబడిన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో నూతనంగా 150 పడకల భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అలాగే మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా 5 పడకల డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 5కోట్లతో నూతన ట్రామా సెంటర్ ను వెంటనే మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే మక్తల్ ఆస్పత్రికి సిటీ స్కాన్, బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ రెండిటినీ త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినిలు మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. వైద్యం విద్యలో ప్రజల సేవ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.వంద పడకల ఆసుపత్రిలేని మఖ్తల్ లో ఈ రోజు 150 పడకల ఆసుపత్రి ఏడాదిలోపు పూర్తవుతుందన్నారు. మండలానికో అంబులెన్స్ మఖ్తల్ నియోజకవర్గం కు ఇచ్చామన్నారు. ఎన్నికల అప్పుడే పార్టీలు, వర్గాలని ఇప్పుడు ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత యువతుల కోసం మక్తల్ లో నర్సింగ్ కాలేజ్ ను మంజూరు చేశామన్నారు. నిస్వార్థంగా సేవ చేసి ప్రజల మన్ననలు పొందుతామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మఖ్తల్ మండలంలోని కావ్ వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సాధక బాధకాలు, అభిప్రాయాలు తెలుసుకొని వారికి ఏ రకంగా సేవ చేయాలని గ్రామసభల ను నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ముందే చెప్పినట్లు 200 యూనిట్లు విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, ఇప్పుడు ఇందిరమ్మ పేరిట ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులను కూడా పరువులందరికీ అందజేస్తామన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందకుండా అధికార యంత్రంగానికి దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. అర్హులను కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి పునరుద్ఘాటించారు. ప్రజలు ఏ దరఖాస్తు ఇచ్చిన తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాబోయే కాలంలో ఇల్లు లేని వారందరూ ఇల్లు కట్టుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డీజీఎంఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి,ఈ ఈ జైపాల్ రెడ్డి, డీ.ఈ. కృష్ణమూర్తి, ఆర్డిఓ రాంచందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మక్తల్ ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగిశ్వర్,ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

-మొదటిపేజీ తరువాయి

మంజూరు కోరుతూ ప్రజాపాలన సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తులను జనవరి 16 నుండి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. రూపొందించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా, ఇంకా అర్హత ఉన్న లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ప్రజల సమక్షంలో తెలుసుకోడానికి జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభలు, వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టీ ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ఈ నాలుగు పథకాలకు సంబంధించి అధికారులు గ్రామంలో సందర్శించి రూపొందించిన జాబితాలోని పేర్లను గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ చదివి వినిపిస్తున్నట్లు చెప్పారు. చదివిన జాబితాలో ఎవరైనా అర్హులు కానీ వారు ఉంటే గ్రామసభలో నే అభ్యంతరం చెప్పాలని అలాంటి వారి పేర్లు తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అర్హత ఉండి ఇంకా పేర్లు రాని వారు ఎవరైనా ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిజమైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు:స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలకతీతంగా, అత్యంత పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారునికి పథకం ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5 లక్షల ఆరోగ్యశ్రీ నీ 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. తర్వాత మరో రెండు గ్యారంటీ లు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరో గ్యారంటీ అయిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఒకేసారి 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటిల్లో భాగంగా జనవరి 26న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరో 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంవత్సరానికి 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించబోతున్నారనీ తెలిపారు. జాబితాలో పేర్లు లేవని దిగాలు పడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. పేర్లు లేని వారు గ్రామ సభలో కానీ, ప్రజాపాలన సేవా కేంద్రంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసరా పెన్షన్ 2000 నుండి 4000 లకు పెంచడం, పేద మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం వంటి మరో రెండు హామీలు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మెరుగుపడిన వెంటనే వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు.

గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని హామి ఇచ్చారు. 14వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదివిన పాఠశాల ఉందని, దాన్ని రూ. 70 కోట్లతో అభివృద్ధి చేసేందుకు సీఎం స్వయంగా వనపర్తి వచ్చి త్వరలోనే శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలోనే చెప్పాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ



-మొదటిపేజీ తరువాయి

చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభిచనునట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు. గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఇదొక నిరంతర ప్రక్రియ అని గ్రామస్తులకు తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని సూచించారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు . ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామసభల తరువాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆ ధైర్య పడకండి అండగా ఉంటా మాజీ జెడ్పిటిసి వెంకట్రావమ్మ

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)





తన సొంత గ్రామమైన కొప్పునూరు గ్రామంలో పలు కుటుంబాలను మాజీ జెడ్పిటిసి తో పాటు స్థానిక బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కృష్ణారెడ్డి వారి తండ్రి గోపాల్ రెడ్డి గత వారంలో స్వర్గస్తులైనారు ,వారి కుటుంబాలను పలకరిస్తూ అధైర్య పడద్దని మనోధార్యాన్ని ఇచ్చారు తగరం కురుమయ్య తమ్ముని భార్య శేషమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత వారంలో మరణించారు వారి కుటుంబాలను మనోదర్యాన్ని కల్పించారు ఎవరు ఆధార్య పడద్దని బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ మాజీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ .కుర్మయ్య .డేగ శేఖర్. బిచ్చారెడ్డి .గోపాలకృష్ణ. తదితరులు పరామర్శించారు.

## ఆడపిల్లలు సమాజానికి మణిహారం

– జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి



వనపర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి):

ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పితం వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేద్దామని జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి అన్నారు. వనపర్తి జిల్లాలో బుదవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారు భేటీ బచావో బేటి పడావో పథకం పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల నాగవరంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పితం వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేద్దామని అన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం వారి అభివృద్ధికి తోడ్పడుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, జండర్ స్పెషలిస్టులో శ్రీవాణి ,సలోమి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధి కొరకు అర్హులైన వారు గ్రామ,వార్డు సభలను సద్వినియోగం చేసు కోవాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





గద్వాల జనవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ,వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.బుధవారం గద్వాల్ మున్సిపాలిటీ లోని వార్డు 27 లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో జిల్లా కలెక్టర్,స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు చేయనుందని తెలిపారు.ఈ సందర్భంగా నిన్నటి నుండి జిల్లా వ్యాప్తంగా 84 గ్రామ సభలు నిర్వహించ బడ్డాయని, ప్రస్తుతం వార్డు సభలు కూడా కొన సాగుతున్నాయని తెలిపారు. 27,36,24 వార్డులను కలిపి ఒకటిగా వార్డు సభ నిర్వహించబడిందని తెలిపారు.ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి,పథకాల లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12,000లు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు.సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.2018 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే,మీ సేవా దరఖాస్తులు,గ్రామ సభలు,వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు.ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ?5 లక్షల రూపాయలను మంజూరు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇప్పటివరకు దరఖాస్తు చేయని వారితో పాటు, లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు కూడా తమ అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.వార్డు సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని,వీలుపడని వారు ఎప్పుడైనా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడ తాయని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామ, వార్డు సభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ,వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని,సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు తమ కృషి చేస్తామన్నారు. అదేవిధంగా గతంలో గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ లో డిప్పు ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఫిబ్రవరి నెలలో వారికి కూడా ప్రభుత్వం ఇండ్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిరంతర సాధన మరువకూడదు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్, జనవరి 22 ప్రజా జ్యోతి



విద్యార్థులు సొంతంగా ఆలోచించాలని నిరంతర సాధన మరువకూడదని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. పదో తరగతి పరీక్షలకు మరో 55 రోజులు కాలం మిగిలి ఉందని పరీక్షల లో విద్యార్థులు విజయం సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి నిలవాలని అన్నారు. బుధవారం తాడూరు మండల పరిధిలోని పాపగల్ ప్రాథమికోన్నత పాఠశాల, సిర్సవాడ,ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థి ప్రతి సబ్జెక్టులో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ నిరుపేద కుటుంబాల విద్యార్థులే ఉంటారని వీరికి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు.ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉండేందుకు కృషి చేయాలని జీవితంలో ఏదైనా సాధించాలంటే చదువు అన్నింటికీ మూలమని,ప్రతి విద్యార్థి పట్టుదలతో సాధన చేస్తే ఏదైనా సాధ్యమవుతుందని ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. సొంతంగా ఆలోచించడం నిరంతర సాధన చేయడం విద్యార్థులు మరువరాదని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఇందిరక్కల పాఠశాలలో కొనసాగుతున్న పాఠశాలల క్రీడాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు క్రీడల్లో సైతం విద్యార్థులు రాణించాలని సూచించారు. డిఈఓ వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ బాబు, తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి గ్రామ శాఖ కమిటీలు ఎన్నిక

**చిన్నకోదూర్, జనవరి 22 (ప్రజా జ్యోతి):**

మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని మందకృష్ణ మాదిగ, ఆదేశాల మేరకు,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల.లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యం లోని ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి గ్రామ శాఖ నూతన కమిటీలు ఎన్నిక. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు. ప్రవీణ్, అధికార ప్రతినిధి మిట్టపల్లి. పరశురాములు, ఉపాధ్యక్షులు వెంకటాపూరం మహేష్, కట్కూరి రాజు, ప్రధాన కార్యదర్శి నరాల ప్రవీణ్, కర్రే .చరణ్, కార్యదర్శి కర్రే. కమల్ తేజ, కోశాధికారి వెంకటాపూ రం రాకేష్, కార్యవర్గ సభ్యులు నవీన్, కుమార్, లక్ష్మణ్ చంద్రం ,సాయికుమార్, లక్ష్మణ్, రవీందర్, ఎమ్మెస్పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి. రాజు, అధికార ప్రతినిధి కర్రే సురేందర్, ఉపాధ్యక్షులు తైదాల .యాదయ్య, నలువాల .మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కాట్కూరి .గోపాల్, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి. శంకర్, కార్యదర్శి కర్రె. మహేందర్, కోశాధికారి నరాల.కృష్ణ, ప్రచార కార్యదర్శి కట్కూరి. మహేందర్, మోతే .సామి, కార్యవర్గ సభ్యులు రడ్డం. చంద్రం ,తాళ్లపల్లి. కిషన్ ,పిల్లుట్ల.రవి, రామగల.ఆశయ్య, గౌరవ సలహాదారులు కర్రె ,మాణిక్యం,ఈ





సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ మాపై నమ్మకం నుండి పదవులు ఇచ్చినందుకు గౌరవ మందకృష్ణ మాదిగ, జిల్లా నాయకులకు మా తోటి కార్యవర్గ సభ్యులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న మన్నారు.

# ప్రజాపాలనలో పేదలకు న్యాయం జరగలేదు

**-మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు**

**తొగుట జనవరి22 (ప్రజా జ్యోతి ):**

మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో గ్రామ సభలో మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారెంటీల పుట్ట పగిలింది. అలవిగాని హామీలిచ్చి.. ఆనక వాటిని ఎగ్గొట్టి.. అమలు చేస్తున్న కొద్దిపాటి పథకాల్లోనూ కోతలు, కొర్రీలు పెడుతున్న రేవంత్ సర్కారు తీరుపై జనాగ్రహం పెల్లుబికింది. గ్యారెంటీలపై ఎవరిని అడగాలో తెలియక ఇన్నాళ్లూ వేచిచూసిన జనం.. గ్రామసభల్లో తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభల సాక్షిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. లబ్ధిదారుల జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలను ఎక్కడికక్కడ నిలదీశారు. అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారినే పథకాలకు ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఇండ్లకు ఒకే ఇంటి నుంచి ఇద్దరు, ముగ్గుర్ని ఎంపిక చేశారని, లేనివాళ్లను వదిలి ఉన్నోళ్లకే లబ్ధికలిగేలా జాబితాలు తయారు చేశారని అధికారులను, పార్టీ నాయకులను నిలదీశారు. ఏ గ్రామ సభలో చూసినా సర్కార్‌పై ప్రజలు తమలో నిండిపోయిన తీవ్ర అసంతృప్తిని వెల్లగక్కారు. ఈరోజు జరిగిన గ్రామస భల్లో ప్రజల నిలదీతలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. గ్రామస భలను పోలీసు పహారా మధ్య నిర్వహించారు. ప్రజలు ప్రశ్నిస్తారని,




నిలదీస్తారన్న భయంతోనే సభల వద్ద పోలీసులను కాపలా పెట్టారన్న విమర్శలు చేశారు. నాలుగు పథకాలకు కొత్తగా దరఖాస్తులు ఇవ్వాలంటూ అధికారులు పత్రాలు విడుదల చేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చామని, కులగణన సర్వేలో కూడా తమ వివరాలన్నీ చెప్పామని, తమకు సంబంధించిన అన్ని రకాల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని స్పష్టంచేశారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు దరఖాస్తులు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని నిలదీశారు. ఓట్లప్పుడు చెప్పినదానికి, ఇప్పుడు చేస్తున్నదానికి పొంతన లేదని అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. మార్పు అంటే ఇదేనా అని దెప్పిపొడిచారు.

# అర్హులందరికి పథకాలు అందుతాయి

**- ఎంపిడిఓ యాదగిరి, మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు**

**జగదేవపూర్: జనవరి22(ప్రజాజ్యోతి)**

అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని ఎంపిడిఓ యాదగిరి, మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు అన్నారు. బుధవారం తిగుల్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ముందుగా నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల లిస్ట్ ను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందు తాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కోరారు.రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ పథకంలో 2023లో ఇరవై రోజులు పని చేసి గుంట భూమి లేనివారు అర్హులు అన్నారు. భూమిలేని వారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని గ్రామస్తులు సభలో అధికారుల దృష్టికి తీసుక రాగా ప్రభుత్వ అదేశాల



మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎంపిడిఓ యాదగిరి తెలిపారు. కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ దామోదర్, ఏఈఓ కవిత, వివిధ పార్టీల నాయకులు రాజు, వెంకట్ రెడ్డి, మనోజ్, లోకేష్, మహేందర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, భూమయ్య, ఆంజనేయులు, ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చేలా మెరుగైన బోధన అందించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**



**గద్వాల జనవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

విద్యార్థుల విద్య పట్ల శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బుధవారం ధరూర్ మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్.పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులను బాగా అభ్యసించి ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థుల కు సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్య తనిచ్చేలా మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయుల కు సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం,తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాఠశాలకు రావడం మానేసిన డ్రాప్ అవుట్ విద్యార్థులను ప్రత్యేకంగా కలుసుకొని ,వారి సమస్యలను అడిగి తెలుసుకుని, మళ్లీ పాఠశాలకు వచ్చేలా వారికి మద్దతు ఇచ్చారు.విద్యార్థుల చదువుకు అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యాక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభ





**(ప్రజా జ్యోతి) జనవరి/22/2025/**

కృష్ణ మండల కున్సి గ్రామ పరిధిలో బుధవారం రోజు గ్రామసభను తాసిల్దార్ బి వెంకటేష్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ గ్రామ సభ యందు ప్రభుత్వ స్కీములైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్లు మొదలగు స్కీములకు చెందిన జాబితాలను ఇట్టి గ్రామసభ యందు చదివి గ్రామ ప్రజలందరికీ వినిపించడం జరిగినది మరియు అట్టి జాబితాలపై వచ్చిన ఫిర్యాదులను విషీకరించి ప్రజలందరికీ తెలియ జేయడమైనది. ఇట్టి గ్రామసభ యందు తాసిల్దార్ బి వెంకటేష్ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇట్టి నాలుగు స్కీములకు సంబంధి ంచిన జాబితాలలో ఎవరి పేరైనా రాకపోతే ఎలాంటి భయం వద్దని చెప్పి, వారి నుండి దరఖాస్తులను కూడా స్వీకరించడం జరిగినది. ఇట్టిగ్రామసభ కార్యక్రమం యందు అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## 10 ఏండ్ల నుండి లేవని గొంతులు ఇప్పుడు లేవడం సిగ్గు చేటు

**-NSUI మండల అధ్యక్షులు ప్రవీణ్**



తొగుట జనవరి22 (ప్రజా జ్యోతి):

మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో NSUI మండల అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాపాలన చేస్తున్న పనులు చూసి ఓర్వలేక 10 ఏండ్లు దోచుకొని తిన్న BRS పార్టీ నాయకులు గ్రామ సభలో లొల్లి చేసి ప్రజలను పక్క తొవ్వ పట్టించడం సిగ్గు చేటు అని వాపోయారు 10 ఏండ్ల లో ఒక రేషన్ కార్డు ఇవ్వలేని మీరు ఈ రోజు ప్రజల్లోకి వచ్చి సవతి తల్లి ప్రేమ కురిపించడం చాలా బాధాకరం ప్రజలకు ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేద వాళ్లకు న్యాయం చేస్తుంది సర్వేలో అవకతవకలకు అధికారాల దృష్టికి తీసుకెళ్లి బాధ్యత కాంగ్రెస్ ప్రతి కార్యకర్త తీసుకుంటారు అని తెలియజేశారు.

## అన్ని రకాల నానాలతో అయోధ్య రాముని అద్భుత రూపం

**-రూపొందించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**



రాయపోల్ జనవరి 22 ప్రజా జ్యోతి

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అయోధ్య బాలరాముని అద్భుత చిత్రాన్ని అన్ని రకాల పాత నాణాలను ఉపయోగించి 11వేల నానాలతో అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయం లో బుధవారం నాడు ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ కోట్లాది హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామ చంద్రమూర్త అన్నారు. శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతా యన్నారు. రామనామమే శాశ్వతం అన్నారు. అలాంటి రామ నామాన్ని ప్రతి ఒక్కరూ లిఖించి తరించాలన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలో రసభస అర్హుల పేరు జాబితాలో లేకపోవడంతో తీవ్ర అభ్యంతరం





**-సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని ప్రజల ఆగ్రహం**

రాయపోల్ జనవరి 22 ప్రజా జ్యోతి

ప్రజా పాలనలో ప్రభుత్వం చేపట్టబోయే పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ దివ్య, ఏవో నరేష్, ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం తిమ్మక్ పల్లి, అంకిరెడ్డిపల్లి, లింగారెడ్డిపల్లి, రాయపోల్, గొల్లపల్లి, రామారం, బేగంపేట గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నూతన పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులు ఎవరైనా జాబితాలో పేర్లు రాకుంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అంకిరెడ్డిపల్లి, తిమ్మక్ పల్లి, రాయపోల్ మండల కేంద్రం గ్రామసభలలో అధికారులు ప్రకటించిన జాబితాలో నిజమైన అర్హుల పేర్లు రాలేదని అనర్హుల పేర్లు జాబితాలో రావడం పట్ల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వేల పేరుతో కాలయాపన చేయడం తప్ప పథకాలు అమలు చేసింది లేదని తీవ్రంగా విమర్శించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కుటుంబ సభ్యుల పేర్లు మీద భూమి ఉన్నప్పటికీ మహిళల పేర్లు జాబితాలో రావడం పట్ల గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పథకం భూమిలేని వ్యవసాయ కూలీలకు వర్తిస్తుందని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వరుసగా 20 రోజులు ఉపాధి హామీ పనిచేసి ఉండాలని నిబంధన ఉండడంతో చాలా మంది అర్హత కోల్పోయారు. భూమిలేని వారికి చాలామందికి జాబ్ కార్డు లేవని, అలాంటివారు ఉపాధి హామీలో ఎలా పనిచేస్తారని అధికారులు నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు రాకపోవడంతో అభ్యంతరం తెలిపారు. రైతు భరోసా పథకంలో ఇప్పటివరకు రుణమాఫీ పూర్తిగా కాలేదని ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో కాకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం జాబితా పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా పాలన దరఖాస్తు, సమగ్ర కుటుంబ సర్వేలో దరఖాస్తున్న నూతన రేషన్ కార్డులు, కొత్తగా పేర్లు చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నవారి పేర్లు జాబితాలో రాకపోవడంతో ప్రజలు నిలదీశారు. ఆత్మీయ భరోసా పథకంలో జాబ్ కార్డు ఉండి 20 రోజుల పని చేసి ఉండాలని నిబంధనలను తొలగించాలని, భూమిలేక జాబ్ కార్డు కలిగి ఉన్న వారికి ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ఆర్ఐ భాను ప్రకాష్, ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం,మంత్రులు మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీలలో పర్యటించి వారి గోస వినాలి

**- భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయకపోవడం అన్యాయం**

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**



రాయపోల్ జనవరి 22 ప్రజా జ్యోతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు మరియు మాజీ సిఎం కేసిఆర్ ,మాజీ మంత్రి మల్లన్నసాగర్ భూ నిర్వాసిత కాలనీ లలో పర్యటించి వారి గోస వినాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.బుధవారం నాడు దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో ఎర్రవల్లి నిర్వాసిత కాలనీలో వివిధ నిర్వాసిత కాలని బాధితులతో సమావేశం అనంతరం అంబేద్కర్ విగ్ర ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు దామోదర్,కొండ సురేఖ,పొన్నం ప్రభాకర్ లు భూ నిర్వాసిత కాలనీలలో పర్యటించి నిర్వాసితుల బాధలు విని పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. మాజీ సిఎం కేసిఆర్,మాజి మంత్రి హరీష్ రావులు నిర్వాసితుల సమస్యలకజ కారకులన్నారు.రాష్ట్ర ంలో వివిధ సమస్యల పై ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరిష్ రావు నిర్వాసితుల సమస్యల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించక పొవడం దారుణమన్నారు. మల్లన్న సాగర్ లో 5,212 కుటుంబాలలో ఉపాధి హమీ జాబ్ కార్డు లు వున్నప్పటికి పనులు చూపలేదన్నారు.మల్లన్న సాగర్ ప్రాజెక్టు కు భూములు స్వాధీనం చెసుకొవడంతో భూమిలేని వారుగా మారరన్నారు.ఉపాధి హమి పనులు చూపించక పొవడంతో పని లేక పస్తులు వుండాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు.భూములు లేనందున ఉపాధి హమి పనిదినాల షరతును తొలగించి నిర్వాసితులందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చెసి అదుకొవలన్నారు. పెండింగ్ లో వున్న ఒంటరి మహిళలకు,యువజనులకు అర్ అండ్ అర్ ప్యాకేజి ని అమలు చెయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటె 27 నుండి నిర్వాసితుల దీక్షలు జనవరి 26 నాడు భూ నిర్వాసితులకు ఇందిరమ్మ అత్మీయ భరోసా అమలు చేయకుంటె ఈ నెల 27 నుండి ఎర్రవల్లి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన దీక్షలు చెస్తామని డిబిఎఫ్ నేతలు శంకర్, ఎగొండ, వేణులు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టులలో రాష్ట్ర వ్యాప్తంగా భూములు వున్న వారి పేర్లు వస్తుండటం సిగ్గు చెటన్నారు. సర్వం కొల్పోయిన నిర్వాసితులకు మాత్రం అత్మీయ భరోసా అమలు చేయక పొవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాసి నాయకులు ముత్యాలమ్మ, లక్ష్మీ, నర్సవ్వ, శివకుమార్, కిషన్, నర్సిములు ,అకారం మలయ్య, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి మద్దూర్ ఎఎస్ఐ విజయ్ కుమార్

**చేర్యాల ప్రజాజ్యోతి :**

దూళ్మిట్ట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు మద్దూర్ ఏఎస్ఐ విజయ్ కుమార్, హుస్నాబాద్ షీటీమ్ బృందంఈ సందర్భంగా మద్దూర్ ఎఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువు లను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిర పడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా




సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్ హెడ్మాస్టర్ కు తెలిపాలి అన్నారు. పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి,కానిస్టేబుల్ కృష్ణ, పాల్గొన్నారు.

# గురుకులాలలో సదుపాయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 22(ప్రజా జ్యోతి):**

గురుకులంలో అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం దౌల్తాబాద్ మండలంలో కె జి బి వి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని, బియ్యంను, డార్మెంటరీ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి త్రాగు నీరును ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో స్నానాల గదులను ఏర్పాటు చేయాలనీ, బెడ్స్, ల్యాబ్, వంట సామాగ్రి ఏర్పాటు చేయాలనీ విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అంచనా ప్రకారం ప్రణాళిక తయారు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మరమ్మత్తు పనులు చేయించేందుకు కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం తిమ్మాయి పల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి ఉపయోగ పడే



విధంగా నిర్మాణ పనులు జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అంగన్వాడీ విద్యార్థుల తో మాట్లాడి వారికి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. దౌల్తాబాద్ మండలంలో కొత్త గా నిర్మించిన గ్రంథాలయ బిల్డింగ్ ను పరిశీలించి మిగిలి పోయిన పనులను వేగ వంతంగా పూర్తి చేసి అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదనంతరం దౌల్తాబాద్ బి సి బాలుర వసతి గృహాన్నిపరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు కు ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు కడ అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ గాయత్రి , ఎస్ ఐ రవి గౌడ్, ఇంచార్జి ప్రిన్సిపల్ బసమ్మ,ఏం పి డి ఓ శ్రీనివాస్, సుదర్శన్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి

**బషీరాబాద్ జనవరి 22 ప్రజా జ్యోతి**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం క్యాద్గిర, జీవన్గి గ్రామాలలో బుధవారం రోజు ప్రజా పాలన గ్రామసభలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో 6 గ్యారంటీల స్కీంలో మహిళలకు బస్సు ఫ్రీ, 200 యూనిట్ ఉచిత విద్యుత్, రెండు లక్షల రైతు రుణమాఫీ, సబ్సిడీ గ్యాస్,ఆరోగ్యశ్రీ కార్డు, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం జరిగింది, ఈనెల 26 తారీకు నుంచి రైతు భరోసా, రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైతే ప్రజా పాలనలో అప్లై చేసుకున్నారో గ్రామ సభలో వారి పేర్లు చదవడం జరుగుతుంది, ఎవరివైనా తప్పిదం వల్ల మళ్లీ గ్రామపంచాయతీలో అప్లై చేసుకోవచ్చని సూచించారు. జీవన్గి గ్రామంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల గురించి సుమారుగా 848 పైన అప్లై చేసుకోవడం జరిగింది వీటిలో 615 ఇండ్లు అధికారులు ఎంపిక చేశారని, కొత్త రేషన్ కార్డులు 148 మంజూరయ్యాయి, పాత రేషన్ కార్డులకు 48 యాడింగ్ అయ్యాయని, ఆత్మీయ భరోసాలో 32 మంది ఎంపిక చేశారు. ఈరోజు కొత్త రేషన్ కార్డులకు 125, ఇందిరమ్మ ఇండ్లకు 82, ఆత్మీయ భరోసాకు 30 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా



15 ఏళ్ల తర్వాత రేషన్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ంటెంట్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, సర్వేర్ ప్రభాకర్, ఎస్సై పి శంకర్, ఏపీవో శారద, సెక్రెటరీ ప్రకాష్, ఏవో విజయ్ కుమార్, వివిధ గ్రామాల కార్యదర్శిలు , బిచ్చప్ప,వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శంకరప్ప, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, రాములు ,చంద్రశేఖర్, నాగప్ప, ఏఎన్ఎం రాజలక్ష్మి, గ్రామ యువకులు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశం




**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మున్సిపాల్ సర్వసభ్య సమావేశం బుధవారం చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి పనుల కోసం పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి ,ఆడెపు నరేందర్, యాటా కనకవ్వ, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ, తుమ్ములపల్లి లీల, ముత్యాల తార ,కోఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి, అంజనీ దేవి, మునిసిపల్ కమిషనర్ ఎన్ నాగేందర్ , మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, సీనియర్ అకౌంటెంట్ రేణుక సిబ్బంది పాల్గొన్నారు.

## నవల్గా గ్రామంలో ఎంపీ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన బిజెపి మండల అధ్యక్షుడు జగన్ ముదిరాజ్



**బషీరాబాద్ జనవరి 22 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ మండలం నవల్గా గ్రామంలో బుధవారం రోజు ఎంపీకొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులు మంజూరు చేయడం జరిగింది వారి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ చొరవతో ఎంపీ నిధులతో నవల్గా గ్రామం లో సిసి రోడ్లు ప్రారంభించిన బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు జగన్ ముదిరాజ్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గిర్గాపురం రాఘవేందర్ దన్ సింగ్ బిజెపి యువనయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే సంక్షేమ పథకాలు

**తాండూర్ జనవరి 22 ప్రజా జ్యోతి :**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదల కోసమేనని తాండూర్ మండలం కోటబాస్పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప సూచించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో ప్రజా పాలన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంతో మీ ముందుకు రావడం జరిగిందన్నారు. ఇదివరకే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు రికార్డులో ఉన్నాయాని పేర్కొన్నారు . ఇక మిగిలిన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డులలో పేర్లు లేని వారు సరైన విధంగా దరఖాస్తులు పూర్తిచేసి తగు సమాచారం ఇవ్వాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురువ నాగార్జున, మాజీ వైస్ ఎంపీపీ గుర్రంపల్లి మొగులప్ప, కాంగ్రెస్ యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వసతి గృహాల్లో మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



కొడంగల్ జనవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :

బుధవారం కొడంగల్ పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సి, బాలుర వసతి గృహాలను, మరియు నర్సింగ్ కళాశాల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను, గదులను పరిశీలించారు. వసతి గృహాల్లో జరుగుతున్నా మరమ్మత్తు రిపేర్ పనులను పరిశీలించారు. వసతి గృహాలు మరమ్మత్తు పనులు చేయిం చేందుకు కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు. సాంఘిక అదేవిధంగా వసతి గృహాలకు నాణ్యమైన కలర్‌తో కూడిన పెయింటింగ్ వేయించాలని, పెద్ద లైట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు కడ అధికారి వెంకట్ రెడ్డి తహసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితర ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల్ నూతన ఎం.ఆర్.పి.ఎస్ ఏకగ్రీవంగా ఎన్నిక

**-ఏకగ్రీవంగా మొగుల్లపల్లి మొగులయ్యను అధ్యక్షులుగా ఎన్నిక**



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 22 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో నూతన ఎం.ఆర్.పి.ఎస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మొగుల్లపల్లి. మొగులయ్యను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కొత్తపల్లి చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి బాలరాజ్, మాసయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్కాపూర్ తిరు పతయ్య, సంయుక్త కార్యదర్శిగా లింగం, యాదయ్య, కార్యదర్శి గా వీరపూర్ ఆంజనేయులును ఎం.ఆర్.పి.ఎస్ కమిటీని ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ కార్యదర్శి మందిపల్ వెంకట్, చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కుమార్,సలహాదారులు రాములు, చెన్నయ్య, మల్కయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, పెంటయ్య, బన్నీ, కొత్తపల్లి జోగు శ్రీనయ్య, మహేష్, చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రభు,ఉప అధ్యక్షులు సుందరకాండ, విజయ్, ప్రభాకర్, జంగయ్య, గణేష్, డీ.జే శీను, యాదయ్య, చందు, ప్రశాంత్, శీను వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం చేస్తే కెసిఆర్ భూమికి కూడా రైతు భరోసా





**-అర్హులైన పేదల కోసమే సంక్షేమ పథకాలకు**
**-ఆరు గ్యారెంటీ పథకాల అమలు నిరంతర ప్రక్రియ**
**-ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**
**-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూర్ జనవరి 22 ప్రజా జ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు పేదలకు అందించే విధంగా తాను నిరంతరం కృషి చేస్తానని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమానికి మండలి చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి సభలో" ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. రసంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల కాలంలో 200 యూనిట్ల విద్యుత్తుతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రూ 500 కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలతో పాటు రెండు లక్షల రుణమాఫీ చేసినా ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికె దక్కుతుందన్నారు. ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని అప్పట్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలుపరచడం కోసమే ప్రజా పాలన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంతో మీ ముందుకు వచ్చానంటూ ప్రజల ముందు వివరించారు. మీరు కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదు అని చెప్పాను ఇచ్చిన మాట ప్రకారం మొత్తం అధికార యంత్రాంగం మీ ఇంటి ముందుకు వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన రైతులకు రూ 2 లక్షల లోపు రుణమాఫీలో భాగంగా రూ 22 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రజలకు భరోసా కల్పించారు. అర్హులైన ప్రతి రైతుకి రుణమాఫీ చేయిస్తాం. ఇంకా ఎవరికైనా రుణమాఫీ కాకపోతే చేయించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు జిరాక్స్ పేపర్లు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వంలో అలా కాదు. ప్రభుత్వం మారింది ప్రజలకు కష్టాలు తీరుతున్నా యన్నారు.భారతదేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న మరో 4 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగు తుందన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకండి, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు కూడా రైతు భరోసా అందిస్తామన్నారు. భూమి లేని నిరుపేదలకు కూడా సంవత్సరానికి రూ 12 వేల రూపాయలు ఇవ్వడమనేది దేశంలోనే చారిత్రా త్మకమైన నిర్ణయం అన్నారు. అర్హులైన వారి పేర్లు లిస్ట్ లో లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసు కోవడం కోసం అవకాశం కల్పిస్తున్న మన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ,తాండూర్ తాహసిల్దార్ తారాసింగ్ , ఎంపీడీవో విశ్వప్రసాద్, సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగయ్య, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, నాయకులు జర్నప్ప,హర్షవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పట్వారి ఆనంద్ రావ్, రాములు,అశోక్,, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 22(ప్రజా జ్యోతి):

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు అంద జేయడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో మద్గుల్ చిట్టెంపల్లి 8వ వార్డు నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న వార్డు సభలలో చదివి వినిపించిన జాబితాలో మీ పేర్లు లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని, వార్డ్ సభ లో ప్రదర్శన లో ఉంచిన జాబితాలో పేర్ల ను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టరు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేసారు. మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీ లలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళు పథకాలు అందుతాయని అన్నారు. జాబితా లో పేర్లు లేనివారు నిరాశ పడకుండా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# గ్రామ సభల్లో లబ్ధిదారులకు జాబితాలకు ఆమోదం

- సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దు..
- సంక్షేమం నిరంతర ప్రక్రియ.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు అందజేత..
- చౌడాపూర్ గ్రామ సభలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 22 :



వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వం చేపట్టిన నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి..అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.చౌడాపూర్ మండల కేంద్రంలో బుధవారం అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ, నూతన సిసి రోడ్లకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం గ్రామ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ది దారులను గుర్తించేందుకు ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు,కుల గణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇంతే కాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుంది. అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తామన్నారు.సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దని అన్నారు.అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అధికారులు సమన్వయం తో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు,మండల వ్యవసాయ అధికారిణి పరిమళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నర్సింహా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, సలీమ్, సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు,యూవజనవిభాగం అధ్యక్షులు రాము, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, కొకటం శివ శంకర్ ,గోపాల్ నాయక్, వైద్యాధి కారిణి ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి, ఉమ్మడి మండలాల ఎస్ఐ అన్వేష్ రెడ్డి, ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య, బొర్ర రమేష్,వెంకట్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- ఎవరు ఆందోళన చెందవద్దు ఎంపీడీఓ విజయ లక్ష్మి

మోమిన్ పేట్ జనవరి 22 ప్రజా జ్యోతి



ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతంగా జరుగుతున్నాయి. బుధవారం నాడు మోమిన్ పేట్ మండలంలోని కేసారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆరు గ్యారంటీల పథకాల అమలు లో ఇందిరమ్మ ఇళు ్ల,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలలో గతంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని అర్హులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.అప్పుడు దరఖాస్తు చేసుకోని వారు ఎవరు కూడా ఆందోళన చెందకుండా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.ప్రభుత్వ పథకాలు అనేవి నిరంతర ప్రక్రియ అని అన్నారు.దానికి ముగింపు తేదీ అనేది ఏమి లేదని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి, ప్రత్యేక అధికారి సదానందం, ఏ ఈ ఓ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశం ,ఏఎస్ఐ పుండరికం గ్రామ పంచాయితీ కార్యదర్శి రవి,అంగన్వాడీ టీచర్ నిర్మల,ఆశ కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పత్రికా విలేఖరులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామ సభల లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పేట్ జనవరి 22 (ప్రజా జ్యోతి)



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగ పడతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు మోమిన్ పేట మండలం ఎంకతల టేకులపల్లి ఎనికె పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరా మా ఆత్మీయ పథకం రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు ఈనెల 26వ తేదీ నుండి అందించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు దరఖాస్తులు ఇవ్వకుండా మిగిలిన వారు మళ్ళి దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు వ్యవసాయ భూమి లేని జాతీయ హెూతి హామీ జాబ్ కార్డు పొంది పని దినాలలో కనీసం 20 రోజులు పని చేసి ఉంటే వారికి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇస్తామని తెలిపారు రైతు భరోసా ద్వారా ఎకరాకు 12000 ఇస్తుందన్నారు పంటతో సంబంధం లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంటే రైతు భరోసా అలుతుందన్నారు దరఖాస్తులు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించి పరువులను ఎంపిక చేసి ఐదు లక్షలు ఇస్తామన్నారు లబ్ధిదారులు వివరాలను గ్రామసభలో ముందుకు అధికారులు చదివి వినిపిస్తారని ఎవరైనా అభ్యంతరాలు ఉంటే చెప్పొచ్చని సూచించారు వాటిని పరిగణలోకి తీసుకొని తదుపరి చర్యలు చేపడతామన్నారు రైతు భరోసా పథకంలో తమ పేర్లు గల్లంతయిన లేక భూమి ఎక్కువ తక్కువ పడిన గ్రామపంచాయతీ వద్దకు వచ్చి చూసుకోవాలన్నారు ప్రజల ముందుకు రావడం అంటే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రధాన ఉద్దేశం అన్నారు రాజకీయాలకు అతీతంగా జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి పంచాయతీ కార్యదర్శి నర్సింలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలి




జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ మండల కేంద్రంలో ప్రతి సోమవారం ఝరా సంగంలో పెద్ద సంత జరుగుతుంది. ఝరాసంగం మండలమే కాకుండా చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చి సంతలో తమకు కావాల్సినవి సరుకులు కొనుగోలు చేసి వెళ్తుంటారు. అదే విదంగా మండల కేంద్రం మరియు శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ప్రసిద్ధి చెందిన దేవాలయం ఉండడంతో మన రాష్ట్రమే కాకుండా ఇతర కర్ణాటక మహారాష్ట్ర నుండి వచ్చి వెళ్తుంటారు. మండల కేంద్రంకు వచ్చే ప్రజలకు భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు వెంటనే దృష్టిలో ఉంచుకొని సామూహిక మరుగుదొడ్లు నిర్మించాని సంతకు వచ్చిన ప్రజలు భక్తులు కోరుకుంటున్నారు.

## పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- ఎల్ ఐసి ఉద్యోగసంఘం నాయకులు

జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )




పట్టణంలోని ఎల్ ఐ సి కార్యాలయం గేట్ ఎదుట తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించక పోవడం పట్ల ఉద్యోగులు నిరసన తెలిపారు. బుధవారం నాడు కార్యాలయం ఎదుట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జహీరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మాణయ్య, సాయి హరి, చంటి, బి అశోక్, రాజ్ శేఖర్, రామ కృష్ణ, నర్సిములు, మధు సూధన్, విష్ణు, మార్కండేయలు జె, జమున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. తమ సంఘానికి చట్ట బద్ద గుర్తింపు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్లాస్ -3, క్లాస్-4 ఉద్యోగుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు భీమా మొత్తం పై చెల్లిస్తున్న జివిస్టి ని ఎత్తివేయాలని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు.

## రిపబ్లిక్ డే సందర్బంగా ఆట పోటీలను ప్రారంభించిన డిఈవో వెంకటేశ్వర్లు

సిర్గాపూర్ జనవరి 22(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే ఉత్సవాలను ప్యార్కరించుకుని శ్రీ.సుంకేసుల వెంకటేశ్వర్లు డిఈవో బుధవారం టాస్ వేసి బాలికల కబడ్డీ పోటీని ప్రారంభించారు. ఇందులో వాలీ బాల్, కబడ్డీ, ఖో...ఖో, షటిల్, క్యారమ్స్, చెస్ వంటి ఆటలతో పాటు పరుగు పందెములు, షాట్ పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, వంటి ఈవెంట్స్ ను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని ఎంఈవో ఎన్.శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియ జేశారు. సంతోష్ కుమార్ పీడీ ఆటల పోటీలను ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించుటకు ప్రణాళికలు చేసుకున్నారు. డిఈవో మాట్లాడుతూ...ఆటల పోటీల ద్వారా పిల్లలలో శారిరక దారుఢ్యం, మానసిక వికాసం వంటివి ఏర్పడుతాయని, చదువుకు ఎంతో అవసరమని డిఈవో పిల్లలకు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

వైద్య, ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ఆసుపత్రుల పై అసత్య వార్తలు ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఉపేక్షించబోమని, సంబంధిత వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి మొత్తం అన్ని వార్డులు పరిశీలించి, సిబ్బంది హాజరు పట్టికలు,స్టాక్ రిజిస్టర్లు, రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మందులు లేక రోగుల అవస్థలు అని కొందరు అవాస్తవ వార్తలు వ్యాప్తి చేయడం వీటిపై స్పందించి ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి లోటుపాట్లు లేవని రోగులు తమంతట తాము చెప్పడం చూస్తే ఆసుపత్రి సిబ్బంది చాలా బాగా పనిచేస్తున్నారని అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది విధి నిర్వహణ పై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను అభినందించారు. డాక్టర్ల మనో ధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ప్రోత్సహక బహుమతులు అందజేతా...

సిర్గాపూర్ జనవరి 22(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోట్పల్లి గ్రామంలో బుధవారం జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహాకారంతో విజయడైరీ సంయుక్తంగా ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామంలో గల పాడి పశువులకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ జెస్సి క్రాంతి పాల్గొని పశువులకు గర్భస్త పరీక్షలు, సదారణ చికిత్సలు నిర్వహించి తగిన మందులను అందజేశారు. మరియు పాడి పశువులు, లేగ దూడల పోషణ గురుంచి రైతులకు అవగాహన కల్పించారు. మరియు ఉత్తమ పాడి రైతులకు జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ తరపున బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా గ్రామ పాడి రైతులు మండల వైద్యురాలు జెస్సి క్రాంతి, సూపర్ వైజర్ తుక్కా రెడ్డి, స్థానిక గోపాల మిత్ర సుమంత్, విజయడైరీ ఏజెంట్ వెంకట్ రెడ్డిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ శిభిరంలో 12 పశువులకు గర్భస్త పరీక్షలు, 2 పశువులకు గర్భదారణ టీకాలు, 16 పశువులకు సాధారణ చికిత్సలు, 33 దూడలకు నట్టల నివారణ మందులు వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం పశువైద్యులు డా"జెస్సి క్రాంతి, విజయ డైరీ సూపర్ వైజర్ గంగారెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి, డైరీ ఏజెంట్ ఏ.వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగుబాయి తనయుడు వెంకట్ పాటిల్, గోపాల మిత్రలు సుమంత్, రాజేందర్, నాగ్ గౌండ, మోహిన్, శివరాజ్, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆందోళనలతో హోరెత్తిన తుమ్మనపల్లి పల్లె

- పథకాల జాబితాల్లో పేర్లు లేవంటూ ప్రజల ఆగ్రహం
- అనర్హులకు చోటు కల్పించారంటూ మండిపాటు
- ముందుగా నిర్ణయించిన పేర్లనే చదివి వినిపించిన అధికారులు
- లబ్ధిదారులు అడ్డుకోవడంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచన



జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల తుమ్మన్ పల్లి బుధవారం నిర్వహించిన గ్రామ సభలు రచ్చ రచ్చగా మారాయి. అధికారుల నిలదీతలు.. నిరసనల హోరుతో అట్టుడికాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పథకాల జాబితాలో తమ పేర్లు లేవని, అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్తులు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులు, ధనవంతులు, మృతి చెందిన వారి పేర్లు వచ్చాయని నిలదీశారు. భూమి ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేర్లు ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి నచ్చిన వారి పేర్లను మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జాబితాలో చేర్చారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అధికారులను ప్రజలు అడ్డుకోవడం తో పోలీసులు వారిని సముదాయించారు. నామ్ కే వాస్తేగా కొనసాగిన సమావేశాల్లో అధికారులు ముందే నిర్ణయించిన పేర్లను చదివి వినిపించారు. ప్రజలు అడ్డుకోవడంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించి తూ తూ మంత్రంగా ముగించి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హర్షవర్ధన్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ బిఆర్ఎస్ యువ నాయకులు మొహమ్మద్ సోహెల్ మాజీ ఎంపీటీసీ నవాజ్ రెడ్డి వెంకట్ రెడ్డి మొగుడంపల్లి జైపాల్ ఎం.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణీ మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ

జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )



ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ అధ్యక్షులు మరియు హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు కార్వాన్ శాసన సభ్యులు, సంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ కౌసర్ మొహియుద్దీన్, నానల్ నగర్ కార్పొరేటర్ మహమ్మద్ నసీరుద్దీన్‌తో కలిసి జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చేరుకున్నారు. మజ్లిస్ పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు మొహమ్మద్ అత్తర్ అహ్మద్ పార్టీ నాయకులు మతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడిలో వివిధ ప్రాంతాలకు చెందిన ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు సాలారె మిల్లత్ ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్ల పంపిణీని కౌసర్ మొహియుద్దీన్ చేతుల మీద జరిగింది అనంతరం విద్యార్థులకు సంబోధిస్తూ ఈ మొడల్ పేపర్ చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు మంచి మార్కులతో విజయం సాధించాలనే ఉద్దేశంతో సాలారె మిల్లత్ సుల్తాన్ సలాఉద్దీన్ ఈ మోడల్ పేపర్‌ను తయారు చేయించి పంపిణీ చేయడం ప్రారంభించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 300 విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్ల పంపిణీ చేయడం జరిగింది. మజ్లిస్ పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు ముహమ్మద్ అత్తర్ అహ్మద్ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, అక్బర్ ఉద్దీన్ ఒవైసీ, కౌసర్ మొహియుద్దీన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొహియుద్దీన్ ఘౌరి ప్రధాన కార్యదర్శి రఫ సంయుక్త కార్యదర్శులు ఆమెర్ బిన్ అబ్దుల్లా, షేక్ ఇలియాజ్ వివిధ వార్డుల అధ్యక్షులు అబ్దుల్ రహీం, సయ్యద్ మొహసిన్, మహ్మద్ షఫీ, మహ్మద్ ముజీబ్, షేక్ సద్దాం, మహ్మద్ యూనస్, జమాత్ నాయకులు మహ్మద్ షఫీ, మహమ్మద్ షరీఫ్, మహ్మద్ ఫయాజ్, గాలిబ్ సాహిబ్, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ నబీ, అబ్దుల్ వలీ, మహ్మద్ అలీమ్, షేక్ అబ్బాస్, ఇస్మాయిల్, అబిద్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ

జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )



నియోజకవర్గ ఝరాసంగం మండల పరిధిలోని మాచ్నూర్, కప్పాడ్, నర్సాపూర్, క్రిష్ణాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలునిర్వహిచారు .ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు చదివి వినిపించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళ కు సంబంధించిన లిస్ట్ లో పేర్లు లేని వారు తిరిగి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో అధికారులకు పలు పథకాలపై ప్రజలు ప్రశ్నించారు. మాచ్నూర్ కొనసాగిన గ్రామ సభల్లో అధికారుల పనితీరు పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాక ముందు నుంచి వినతి పత్రాలను ఇద్దామనుకుంటే పట్టించుకునే వారే లేరని పలువురు వాపోయారు. మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ట్రేనీ కలెక్టర్ మనోజ్ హాజరయ్యారు. నాలుగు పథకాలకు సంబంధిం చినపలు వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ప్రత్యేక అధికారి ఇలా వచ్చారు అలా వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలపై చేపడుతున్న గ్రామ సభలపై అధికారులు అశ్రద్ధ చూపుతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. మూడు రోజులపాటు గ్రామసభలు నిర్వ హించి ప్రజల వినతులను పరిష్కరించాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఝరాసంగం మండల ప్రత్యేక అధికారి మాతం మాచ్నూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఇలా వచ్చి అలా వెళ్లిపో యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దగ్గర ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సిన అధికారి ఆ విధంగా వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎవ్వరు పట్టించుకోవడం లేదుఃలాజర్, వికలాంగుడు మాచూనూర్ ఇందిరమ్మ ఇళ్ళు కోసం గతంలో నిర్వ హించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ లిస్ట్ లో తమ పేరు రాలేదు. ఇప్పుడైనా గ్రామస భలో తమ దరఖాస్తును అందజేద్దామనుకుంటే వికలాంగుడునైన తనను ఎవరు పట్టించు కోవడం లేదు. ఉండేందుకు ఇల్లు లేక పోవడంతో తమ కుటుంబం చాలా ఇబ్బందులు గురవుతున్నామని బాధను వెళ్ళబుచ్చాడు.

# జాబ్ మేళాకు విశేష స్పందన రోజురోజుకు పెరుగుతున్న పరిశ్రమల దరఖాస్తులు

జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణంలో నేడు (తేదీ 23న) నిర్వహించే తలపెట్టిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభిస్తుందని నిర్వాహకులు మహమ్మద్ తన్వీర్, మహమ్మద్ ఇమ్రాన్ లో తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్ జ్ఞాపకార్థం నేడు 23న జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ అనుబంధ సంస్థల నుండి కూడా ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వస్తున్నారని నిర్వాహకులు మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తనివిర్ తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాకు ఇప్పటికే 110 పరిశ్రమల వివిధ సంస్థల ప్రభుత్వ అనుబంధ సంస్థల నిర్వాహకు లు, వారి హెచ్ఆర్ సిబ్బంది ఉద్యోగాలు కల్పనకు ముందుకు వచ్చారని వారన్నారు. విలేకరుల సమావేశం అనంతరం దిగ్గజ కంపెనీ అయిన ఎల్ఐసి ఎంఆర్ఎఫ్ లతోపాటు సంస్థ కూడా జాబ్ మేళాలో ఉద్యోగాలు కల్పించేందుకు వస్తున్నట్లు ప్రకటించారని వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని యువతీ యువకులు నిరుద్యోగులు, వివిధ కారణాలతో పరిశ్రమలు మూత పడి నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారు ఈ జాబ్ మేళాను




వినియోగించుకొని ఉద్యోగాలు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు. దిగ్గజ కంపెనీలు జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతాలకు వచ్చి తమ పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం ఇది ఇక్కడ యువతకు సువర్ణ అవకాశమని వారన్నారు. ఇప్పటికే ఎంతోమంది యువకులు తమ బయోడేటా పత్రాలతో వస్తున్నారు వారందరూ కూడా నేడు (23వ తేదీన గురువారం) ఉదయం 8 గంటల నుండి స్థానిక ఫ్రెండ్స్ ఫంక్షణాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# “ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి”








- “హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ”
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రోడ్ భద్రత నియమాలు పాటించాలి
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) 22 జనవరి

రోడ్ భద్రత అనేది అందరి సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలిని కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ, ఉదయకుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మెదక్ కలెక్టరు రాహుల్ రాజ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి రోడ్ భద్రత నియమాలు సంబంధించి ప్లకార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై “ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి” “హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ” విద్యార్థినీ విద్యార్థుల నినాదాలతో పురవీధులు మారుమోగాయి, ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి, ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు... మోటార్ సైకిల్ మీద ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్ మరియు ఓవర్ టేకింగ్ చెయ్యరాదని చెప్పారు.తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిష్యత్తు ఉంటుంది అన్నారు.మీ తల్లిదండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారు రోడ్ భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు..వాహన దారులు ట్రాఫిక్ సిగ్నల్ పాటించకుండా జంప్ చేస్తున్నారని దానీ వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సినిమాలో మాదిరిగా యువకులు స్టంట్స్ వేస్తూ బైక్ విన్యాసాలు చేయద్దు అన్నారు.. సినిమా కేవలం వినోదం కోసమేనని భావించాలని చెప్పారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధంలో మరణించిన దానీ కంటే కూడా రోడ్ ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు..స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్ భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే హాస్పిటల్ తరలించాలని కోరారు. స్కూల్ లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రత నియమాలు నేర్చుకోవాలని కోరారు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20% మరణాలు జిల్లాలు తగ్గాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి, ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎం.ఈ.ఓ నీలకంఠం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీలేఖ, శ్రీనివాస్ సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

– సిపిఎం రాష్ట్ర కమిటీసభ్యులు భూపాల్




జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )

ప్రజాపోరాటల సారధి, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు, పోరాటా లతో అనేక విజయాలు సాధిస్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25-28 వరకు సంగారెడ్డిలో జరుగు తున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పిలుపు నిచ్చారు. బుధవారం సిపిఎం మహా సభల ప్రచార జాతా ముగింపు సభ జహీరాబాద్ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానా లను అవలంబిస్తూ కార్పొరేట్స్ కు అను కూలంగా వ్యవహరిస్తూ ప్రజలను, కార్మికు లను మోసం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లను కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలకు మాత్రం మొండి చేయి చూపడం సరైనది కాదని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా యాజమాన్యాలకు వత్తాసు పలకడం అలవాటుగా మారిందని వీటన్నింటిపై సీపీఎం ఉద్యమాలు చేస్తుందని అన్నారు. సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సింలు, సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి.రాంచందర్, కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్, కౌడి నర్సింలు, చంద్రన్న, వీరయ్య గౌడ్, నాయకులు సలీమొద్దీన్, రాజిరెడ్డి, ముజాహెద్, ముతబీర్, శాంతమ్మ, తదితరులున్నారు.

## పేట చిత్తారమ్మ జాతర అమ్మవారికి శుక్రవారం బోనాల ప్రదక్షణ

– రామాయంపేట రక్షణ దేవత చిత్తారమ్మ ఉత్సవాలు



ప్రజాజ్యోతి రామాయంపేట జనవరి 22

రామాయంపేట పట్టణానికి రక్షణ దేవతల్లో ఒకరైన చిత్తారమ్మ ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలకు ఆయురారోగ్యాలు అందిం చడంతో పాటు ఆమెకు నిత్యం పూజ కైంకర్యాలు కొనసాగుతున్నాయి సాగర సంగం ఆధ్వర్యంలో అమ్మవారికి ఆలయ పూజారి ద్వారా ఉదయ సాయంత్రాలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటు చండీయాగాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం పుష్య త్రయోదశి నుండి ఆమెకు ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ పూజారి జున్నోజి నాగరాజా చారి తెలిపారు శుక్రవారం అంకురార్పణ కార్యక్రమంతో మొదలై 26న అమ్మవారికి కళ్యాణం బోనాల ప్రదక్షణ నిర్వహిస్తామని పెద్ద ఎత్తున సగర సంఘం ఆధ్వర్యంలో బోనాలు అమ్మవారికి సమర్పించడం జరుగుతుందన్నారు అన్నదాన కార్యక్రమం ప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగు తాయన్నారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని సగర సంగం పెద్దలు మరియు పూజారి ఒక ప్రకటనలు కోరారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ నాయకులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22:**
కాంగ్రెస్ పార్టీ తీర్థపుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు శివ్వంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పోతులబొగుడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి ముఖ్య నాయకులు శర్మయ్య,విశ్వనాథం,కుమ్మరి నర్సింలు,బిక్షపతి,పందుల సత్యనారాయణ,పందుల వెంకటేశం,సత్యనారాయణ గౌడ్,కొలిచేల్మ యాదగిరి,30 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది,వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పిపిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, పోతుల బోగుడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్ సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ అక్రమ కేసులకు భయపడేది లేదు

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్,**
**- మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22**
మండల కేంద్రం శివ్వంపేట పోలీస్ స్టేషన్ లో ధర్నాకు దిగిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ కేసులకు భయపడేది లేదు అన్నారు, ప్రశ్నిస్తే కేసులు చేస్తారా అంటూ వారు ప్రశ్నించారు, సమాజంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంది అని ప్రశ్నిస్తే కేసులు చేయడమేంటి అంటూ వారు మండిపడ్డారు,ఈ కార్యక్రమంలో యాద గౌడ్, లాయక్, చింత స్వామి, శ్రీనివాస్ గుప్తా, రాజిపేట వెంకటేష్, లక్ష్మీ నరసయ్య, అశోక్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## గ్రామ సభలో గ్రామస్తుల ఆవేదన

**- అర్హులందరికీ రేషన్ కార్డ్ ఇవ్వాలి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో భాగంగా గ్రామసభలు ఊరూరా నిర్వహిస్తున్నారు, శివ్వంపేటమండలం పాంబండ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్వే సరిగ్గా నిర్వహించలేరు అని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల లిస్టులో పేర్లు రాలేవని గ్రామస్తులు ఆందోళన చేశారు,రేషన్ కార్డు లేని 69 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా లిస్టులో ఆరుగురు పేర్లు మాత్రమే వచ్చాయని వారు తెలిపారు, అదేవిధంగా రైతు ఆత్మీయ భరోసా లిస్టులో నిజమైన లబ్ధిదారుల పేర్లు లేవని ఆందోళనకు దిగారు.

## రామాయంపేట ప్రజలు క్షమించాలి సంతృప్తికరంగా పనిచేయ లేదు

- సేవయే కర్తవ్యం గా గెలిచాము కానీ కాలం కలిసి రాలేదు
- వనరులను సమకూర్చాము ఎమ్మెల్యే ఎంపీ పనులు పూర్తి చేయాలి
- ఖజానా ఖాళీ చేయలేదు మూడు కోట్ల రూపాయలు నిల్వ ఉంచాం
- కరోనా లో ప్రజలకు ప్రాణాలకు తెగించి సేవలందించాం



**ప్రజా జ్యోతి రామాయంపేట జనవరి 22**
ఐదు సంవత్సరాలు ప్రజల కోసం సేవ చేయాలని రామాయంపేట మున్సిపల్ పరిధిని ఎంతో అభివృద్ధి చేయాలని కలలు కానీ అధికారంలోకి వచ్చిన వాటిని పూర్తి చేయక లేకపోవడం దుర దృష్టకరమని రామాయంపేట ప్రజలు తమను క్షమించాలని ఇచ్చిన వాగ్దానాల లో నెరవేర్చకపోవడానికి కాలం కలిసి రాలేదని రామాయం పేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ బుధవారం జరిగిన వీడుకోలు సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో ఆశతో వచ్చిన తమకు కరోనా రావడంతో పూర్తిగా అభివృద్ధిని చేయలేకపోయామని శాయశక్తుల కరోనాను ఎదుర్కొని రామయంపేట ప్రజలకు పేదలకు నిత్యవసర వస్తువులు అందించడం ఆ సమయంలో ఆ వ్యాధితో మరణించిన 40 మంది కి వారి బంధువులు రాకుండా దగ్గర ఉండి అంత్యక్రియలు నిర్వహించామన్నారు ఇతర రాష్ట్రాల కూలీలకు అయ్యప్ప గుడి వద్ద అన్నదానాలు నిర్వహించడం జరిగిందన్నారు అనేక పథకాల ద్వారా వచ్చిన పది కోట్ల రూపాయలు పనులు పూర్తి చేసామన్నారు కానీ ఇప్పటివరకు ఆరున్నర కోట్ల బిల్లులు రాకపోవడం అయినా ఎంటర్గ్రేడ్ బజారును నిర్వహించడం కోసం నిర్మాణాలు చేపట్టిన నాలుగో వార్డ్ సభ్యుడు గజవాడ నాగరాజు కుక్ కూడా మూడున్నర కోట్లు బిల్లులు రాక పోయిన పనులు యధాతథంగా నిర్వహిస్తున్నామన్నారు మధ్యలో అయిపోయిన పనులను ఇప్పటి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు అలాగే కేంద్రంలో ఎంపీగా గెలిచినా రఘునందన్ రావు కూడా కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఇప్పటికైనా వారు ఈ బిల్లులను పూర్తిచేసి పనులను చేసి రామాయంపేట పట్టణానికి మున్సిపల్ పరిధి లో సహకరించాలని కోరుతున్నామన్నారు కెసిఆర్ కాలనీకి కోటి రూపాయల రోడ్డు అప్పటి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తన కేంద్ర నిధుల నుండి ఏడున్నర కోట్లు అమృత దారా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యే ఎంపీలను కోరారు కెసిఆర్ కాలనీలో నిర్మించిన 304 డబుల్ బెడ్ రూమ్ లను 254 లబ్దిదారులకు అన్నిటిని జరిగిందన్నారు మిగిలిన 54 ఇండ్లను ఊర్లో వెళ్తున్న మెయిన్ రోడ్ లో కూలిపోయిన పేదలకు 35 గృహాలు అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు ఈ కార్య క్రమాలను అధికారులు ఎమ్మెల్యే ఎంపీలు విజయ వంతం గా నిర్వహించాలని కోరారు తమకు అభివృద్ధితో ఎవరితోనైనా సహకరి స్తామని ఏ పార్టీతో కానీ పార్టీ నాయకులతో కానీ విరోధాలు లేవని మరొక సారి రామాయంపేట మున్సిపల్ పర్తి ప్రజలు క్షమించాలని తమ శాయశక్తుల పనులు పూర్తి చేశామని ఆయన అన్నారు అంతకుముందు ఈ కార్యక్రమంలో 12 మంది కౌన్సిలర్లకు కోఆప్షన్ సభ్యులకు మున్సిపల్ కార్య నిర్వాహక వర్గం శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లతోపాటు కోఆప్షన్ సభ్యులు కమిషనర్ దేవేందర్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం




- క్యాటగిరి ఒకటి,రెండుగా విభజన, అర్హతను బట్టి ఇందిరమ్మ ఇండ్లు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం రెండవ రోజు నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు జనవరి 26న ప్రారంభించ కోవడం శుభపరిణామంగా పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యం గల భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు.ఎవరు అధైర్య పడవలసిన పనిలేదని భరోసా కల్పించారు.రేషన్ కార్డుల విషయంలో సర్వే ఆధారంగా నివేదికలు తీసుకోవడం జరిగిందని,రేషన్ కార్డ్ కుటుంబ సభ్యుల పేర్లు చేర్పుల కొరకు గతంలో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు100% రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. పక్కా ఇండ్లు లేని వారికి క్యాటగిరి 1 కేటగిరి 2 గా విభజించి అర్హతను బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.మొదటి రోజు నిర్వహించిన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల భాగస్వాములైన యంత్రాంగాన్ని,పాల్గొన్న ప్రజలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.ముందస్తు రూపొందించిన గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాల న్నారు. గ్రామసభలు ప్రారంభానికి సందేశం చదివి వినిపించాలని ఆదేశించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఈ గ్రామసభలు నిర్వహణ ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచిం చారు. గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రతి ఒక్కరికీ తెలియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# దుద్దెడ గ్రామ సభలో రసాభాస అధికారులను నిలదీసిన ప్రజలు

**– జాబితాలో అనర్హుల పేర్లు**

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడలో బుధవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభ రసాభాసగా మారింది. అర్హులను పక్కన పెట్టి కొంతమంది నేతలు, గతంలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వారి పేర్లు మాత్రమే జాబితాలో ఉండటంతో ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు. గ్రామ సభకు వచ్చిన ఎంపిడివో, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులను ప్రజలు నిలదీశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు రాలేదని, ఇండ్లు ఉండి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు వచ్చి అర్హులైన వారి పేర్లు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందనీ ఇది సరైన పద్ధతి కాదన్నారు. గ్రామ సభకు హాజరైన మండల ఎంపిడివో మాట్లాడుతూ నేడు గ్రామ సభలో చదివి వినిపించేది ముసాయిదా జాబితా మాత్రమేనని ప్రజలు దిగులు పడొద్దన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు



ఇస్తామని, అర్హులను గుర్తించడానికే గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇతర పథకాల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. అనర్హుల పేర్లు తొలగిస్తామని, జాబితాలో లేని వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ బాలకిషన్, ఏఈఓ సంధ్య, వివిధ శాఖల అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామ సభల లక్ష్యం స్పెషల్ ఆఫీసర్ గీత





**మోమిన్ పేట జనవరి 22 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగ పడతాయని స్పెషల్ ఆఫీసర్ గీత అన్నారు మోమిన్ పేట మండలం ఎనికె పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గీత మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ పథకం రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు ఈనెల 26వ తేదీ నుండి అందించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు దరఖాస్తులు ఇవ్వకుండా మిగిలిన వారు మళ్ళీ దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు వ్యవసాయ భూమి లేని జాతీయ హెూతి హామీ జాబ్ కార్డు పొంది పని దినాలలో కనీసం 20 రోజులు పని చేసి ఉంటే వారికి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇస్తామని తెలిపారు రైతు భరోసా ద్వారా ఎకరాకు 12000 ఇస్తుందన్నారు పంటతో సంబంధం లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంటే రైతు భరోసా అందుతుందన్నారు దరఖాస్తులు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించి పరువులను ఎంపిక చేసి ఐదు లక్షలు ఇస్తామన్నారు లబ్ధిదారులు వివరాలను గ్రామసభల ముందుకు అధికారులు చదివి వినిపిస్తారని ఎవరైనా అభ్యంతరాలు ఉంటే చెప్పొచ్చని సూచించారు వాటిని పరిగణలోకి తీసుకొని తదుపరి చర్యలు చేపడతామన్నారు రైతు భరోసా పథకంలో తమ పేర్లు గల్లంతయిన లేక భూమి ఎక్కువ తక్కువ పడిన గ్రామపంచాయతీ వద్దకు వచ్చి చూసుకోవాలన్నారు ప్రజల ముందుకు రావడం అంటే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రధాన ఉద్దేశం అన్నారు రాజకీయాలకు అతీతంగా జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గీత పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ. టి ఏ ఎల్లయ్య ఏ ఈ వో శ్రీనివాస్ నాయకులు. డి నర్సింలు బాబు సురేందర్ జి మల్లయ్య విఠల్ రెడ్డి అడివి రెడ్డి వినోద్ ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ కార్డుల జారీ నిరంత్రయ ప్రక్రియ కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి

**జడ్చర్ల జనవరి 22 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు జారీ పథకాలను అమలు చేస్తుందని ఇందులో రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని 24 వ వార్డు గ్రామసభలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీ లోని 24వ వార్డు సభలో ఆయన ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అందుకు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి పట్టణ సిఐ ఆదిరెడ్డి కౌన్సిలర్ నందకిషోర్ నాయకులు లక్ష్మి నరసింహారావు వార్డ్ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సయ పల్లి గ్రామసభలో రసాభాస



**చేర్యాల ప్రజాజ్యోతి :**

మద్దూరు మండలంలోని నర్సయ పల్లి గ్రామసభ రసాభాస గా మారింది గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడేందుకు మాట్లాడేందుకు యత్నించగా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు తమకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని నినాదాలు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. తింటూ పోలీసులు రంగా ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేశారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**తొగుట జనవరి22 (ప్రజా జ్యోతి):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, సిబ్బందితో కలిసి తుక్కాపూర్ గ్రామంలో వాహనదారులకు యువకులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహన దారుడు నిబంధనలను పాటించాలని సూచించారు.మద్యం సేవించి ఆటోలు నడపవద్దని సూచించారు. పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్లో ఎక్కించుకోవద్దని సూచించారు. వాహనాల కు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# పి ఆర్ టీ యు డైరీబహుకరణ



**(ప్రజా జ్యోతి) జనవరి/22/2025/**

మక్తల్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ సుధాకర్ సర్ గారికి బుధవారం PRTU TS 2025 డైరీని కృష్ణ మండల PRTU అధ్యక్షులు దండు శేఖర్ బహుకరించారు.

## వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం

జడ్చర్ల జనవరి 22 (ప్రజా జ్యోతి)



జనవరి 22 ,26 న స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి లను పురస్కరించుకొని జడ్చర్ల ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని అన్ని పాఠశాల ల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం జడ్చర్ల పట్టణంలోని బి.ఆర్ ఆర్ స్టేడియంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమితి సభ్యుడు దుర్గం మల్లికార్జున్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు క్రీడలతో క్రమశిక్షణ పోరాట పటిమ జట్టు స్ఫూర్తి సామరస్య భావాలను పెంపొందించుటకు క్రీడలు దోహదపడతాయని అందులో భాగంగానే కేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏబీవీపీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ సతీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్ నగర కార్యదర్శి రాఘవేందర్ రాజు జై రాజు యస్వంత్ పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

-జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్

నాగర్ కర్నూల్, జనవరి 22 ప్రజా జ్యోతి



విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ అధికారులను హెచ్చరించారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ లో కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్ విధులు సరిగా నిర్వహించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న 4 పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సరిగా లేకపోవడం, గ్రామంలో చేపట్టిన సభకు గైర్హాజరు కావడం,ఇతర అంశాల్లోనూ నిర్లక్ష్యంగా వహిస్తున్నారనే కారణంతో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ ను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ సస్పెండ్ చేశారు.

## 'జాతీయ ఐక్యత అవార్డు-25'కు ప్రొ.జె.లక్ష్మినారాయణ ఎంపిక

ముషీరాబాద్, జనవరి 22 (ప్రజా జ్యోతి) :



జాతీయ యువజన, ఐక్యత అవార్డు-2025కు ప్రొ.జె. లక్ష్మినారాయణ ఎంపికైనట్లు సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ మిరుదొడ్డి రాజ్ నారాయణ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ గురువారం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటో రియంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని టీసీసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉ.10 గం.లకు ముఖ్య అతిథులుగా ఓయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఎం.కుమార్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పివిఎస్ నారాయణ, తెలంగాణ సాహిత్య అకాడమీ భాష, సాంస్కృతిక శాఖ కార్యదర్శి డా.బాల చారి, ప్రముఖ విద్యావేత్త డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, సినీ హాస్యనటులు డా.మోహన్ బాబు, పృథ్వి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ పాల్గొని అందజేస్తారని తెలిపారు.

# ప్రధాని నరేంద్రమోదీ సంక్షేమ పాలనే రాజ్యాంగానికి ప్రతీక

– బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్

వనపర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి):



ప్రధాని నరేంద్రమోదీ సంక్షేమ పాలనే రాజ్యాంగానికి ప్రతీక అని బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్న గౌడ్ లు అన్నారు. వనపర్తి జిల్లాలో బుధవారం వనపర్తి మున్సిపాలిటీ 4వ వార్డు నరసింగపల్లి ఎస్సీ కాలనీలో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు రాజ్యాంగం పవిత్రమైనది సర్వోన్నతమైనదని, శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో లోక్ సభ రాజ్యసభలో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ జరిగిందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థలు జన్మస్థలం-మావు మహారాష్ట్ర, శిక్షా భూమి లండన్, దీక్షా భూమి నాగపూర్, చైత్యన్య భూమి ముంబై, మహాపరినిర్వాణ్ ఢిల్లీ లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగం వర్తమానానికి భవిష్యత్తుకు మార్గదర్శని నేటి ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే అన్న మోదీ మాటలను ఆచరణలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటుకు వెళ్లకుండా కాంగ్రెస్ ఓడించిందని దేశాన్ని అత్యధిక ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వలేదని బిజెపి మద్దతుతో జనతా ప్రభుత్వంలో బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారని రాజ్యాంగబద్ధ పాలన కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ బస్తీబాట కార్యక్రమం వార్డు ఇంచార్జ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు రాములు పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ పట్టణ యువమోర్చా అధ్యక్షులు రాజు సీనియర్ నాయకులు కొండన్న పట్టణ కార్యదర్శి శివ గారు కార్యకర్తలు ఎం నరసింహ ఎం రాజ్ కుమార్ జి సాయికుమార్ ఆంజనేయులు జి విక్రం జి వెంకటేష్ పవన్ జి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పారామెడికల్,నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు మంత్రికి ఏబీవీపీ సభ్యులు వినతి పత్రం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 22 (ప్రజా జ్యోతి):



మఖ్తల్ నియోజకవర్గ కేంద్ర పర్యటనకు విచ్చేసిన తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహకు మఖ్తల్ ఏబీవీపీ సభ్యులు కలిసి మఖ్తల్ లో పారామెడికల్ కళాశాల మరియు నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందచేశారు. సందర్భంగా నగర కార్యదర్శి వంశీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా,విద్యా వైద్యం,ఉద్యోగ పరంగా అన్ని విషయాల్లో వెనుకబడ్డ జిల్లాగా,వలస జిల్లాగా ఉమ్మడి పాలమూరు కానీ,నూతన నారాయణపేట జిల్లా కానీ అభివృద్ధికి నోచుకోలేదని అందులో మఖ్తల్ నియోజకవర్గం సరిహద్దు నియోజకవర్గం కావడంతో అన్ని రకాలుగా మరింత వెనకబడి ఉన్నదని తెలిపారు. నియోజకవర్గం అయినప్పటికీ కనీసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేని సందర్భంలో గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి మఖ్తల్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఐతే ఇప్పటికీ ఆ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం కానీ డెవలప్మెంట్ కోసం బడ్జెట్ కానీ కేటాయించకపోవడం బాధాకరమని ఆ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించేలా చొరవ తీసుకోవాలని అన్నారు. అయితే ప్రధానంగా మఖ్తల్ మండల పరిసర గ్రామాల కుటుంబాలు అన్నీ కూడా ఆర్థిక వెనుకబాటు తనం వలన తమ పిల్లల చదువులను మధ్యలోనే ఆపివేయిస్తున్నారు. కనీసం వృత్తి విద్యాకోర్సు చదివి త్వరగా జీవితాల్లో స్థిరపడాలనే ఆలోచన ఉన్నప్పటికీ మఖ్తల్ కేంద్రంలో కానీ పరిధిలో కానీ ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ కానీ , కానీ పారామెడికల్ కాలేజ్ కానీ లేకపోవడం , ప్రైవేటు కళాశాలల ఫీజు కట్టే స్తోమత లేకపోవడంతో చదువు మధ్యలోనే ఆపివేయవడం జరుగు తున్నదని తద్వారా బాలికలకు మధ్యలోనే వివాహం చేయడం, బాలురు లో ఉద్యోగవకశాల పట్ల నిరాసక్తత ఏర్పడుతున్నదని కావున మఖ్తల్ మండల , పరిసర మండల గ్రామాల వారికి అందుబాటులో ఉన్న మఖ్తల్ కేంద్రంగా ప్రభుత్వ పారామెడికల్ మరియు నర్సింగ్ కళాశాలను మంజరు చేయలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ తరపున కోరుతున్నామని ఈ విషయంలో వీలైనంత త్వరలో పారామెడికల్ , నర్సింగ్ కళాశాలలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ,వినయ్,అరవింద్,సందీప్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషక పదార్థాలతో కూడిన భోజనాన్ని అందించాలి

-గుడిపల్లి పాఠశాల ఆకస్మిక తనఖీలో జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్, జనవరి 22 ప్రజా జ్యోతి



విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ హుదావత్ సంతోష్ అకస్మికంగా తనకి నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను,వంట గదిని,మంట సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆరోగ్యం మరియు చదువును మరింత మెరుగుపరచడంలో విద్యార్థులకు అందజేస్తున్న వసతులు మధ్యాహ్న భోజనం పథకంలో భోజన నాణ్యత,వంట అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నిర్వాహకులను ప్రధాన ఉపాధ్యాయుడిని కోరారు.ప్రతి తరగతి గది పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని,విద్యార్థులు కూర్చోవడానికి చదువుకోవడానికి తగిన అనువైన వాతావరణము ఉండాలని మధ్యాహ్నం భోజన పథకం విషయంలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించడం అత్యంత ప్రధానమని అన్నారు.భోజనానికి ఉపయోగించే కూరగాయలు, బియ్యం ఇతర పదార్థాల నాణ్యతను కచ్చితంగా పరిశీలించాలని వాటిని సరైన రీతిలో అందుబాటులో ఉంచాలని ఈ చర్యల అమలుతో విద్యార్థుల ఆరోగ్యం మరింత మెరుగు పడడంతో పాటు వారి విద్యా ప్రగతికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.వంట గది పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని,వంట చేసే ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని భోజనం తయారీ సమయంలో సురక్షితమైన ఆచరణా విధానాలను పాటించాలని,మెనూ పకడ్బందీగా అమలు చేయాలని మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి







- ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

ప్రజా జ్యోతి నర్వ మండలం,జనవరి - 22

ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వికారాబాద్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.బుధవారం సాయంత్రం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో కలిసి నర్వ మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ప్రతి రోజూ ప్రభుత్వ ఆస్పత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారని సిబ్బందికీ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను రోగనిర్ధారణ ల్యాబ్, ఫార్మసీ, తదితరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అన్నిరకాల సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా లేదా వైద్య సేవలు సరిగ్గా అందుతాయని మంత్రి సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలోని ల్యాబ్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డులను మంత్రి పరిశీలించారు.ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే నిరుపేద రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ మెరుగైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, అందరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నర్వ మండల కేంద్రంలో 30 పడకలతో నూతన ఆస్పత్రి కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు మంత్రి సాను కూలంగా స్పందించా రన్నారు. డి ఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షుడు శరణప్ప, జిల్లా నాయకులు కృష్ణ రెడ్డి, పోలీస్ చంద్ర శేఖర్ రెడ్డి, యం రవీందర్ రెడ్డి,యన్ శ్రీనివాస్ రెడ్డి, వివేకావర్ధన్ రెడ్డి, ఆటో అయ్యప్ప రెడ్డి, వైద్యులు కేశవ్, సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మున్సిపల్ అభివృద్ధికి సమన్వయంతో పని చేద్దాం

-ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ జనవరి 22( ప్రజా జ్యోతి ప్రతినిధి)

అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి సమన్వయంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణంలో వివిధ వార్డులో పెండింగ్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయినటు వంటి పనులకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. కౌన్సిలర్లు తమ వార్డులో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కమిషనర్



మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎన్టీఆర్ స్టేడియం మరియు ఆడిటోరియం మొదలైన భవనాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు...రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారుల ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామ సభలు

ప్రజా జ్యోతి నర్వ మండల,జనవరి - 22



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హులైన అబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించే గ్రామ సభలు నర్వ మండల వ్యాప్తంగా కొనసాగుతున్నాయి.బుధవారం నర్వ మండలం లోని రాయి కోడ్,తదితర గ్రామాల్లో రైతు భరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు తదితర నాలుగు పథకాలకు ధరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారులను ఈ సభల్లో ఎంపిక చేయనున్నారు. స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.ఈ నెల 24 వరకు కొనసాగనున్న గ్రామసభల్లో ప్రభుత్వం సంకల్పం, పథకాలను ప్రజలకు వివరించి వారి నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు.అయితే సర్వే లోనే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు లేని వారిని ఎంపిక చేస్తుండడంతో గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక సులభమయ్యే అవకాశాలున్నాయని అధికారులు భావిస్తున్నారు.ఈ సభల్లో రెవెన్యూ,పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చేదాక పోరాటం ఆగదు

అప్లికేషన్ పెట్టుకున్న ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి



రాయపోల్ : జనవరి22 (ప్రజాజ్యోతి)

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేయడానికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు కొస్తుందని బీఆర్ఎస్ పార్టీ దౌల్తాబాద్ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి ఆరోపించారు బుధ వారం మండల కేంద్రము లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచాక స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉన్న సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై వచ్చే ఎన్నికలలో ఓడిపోతే ప్రజలలో చులకన అయిపోతామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 తేదీతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందని తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పర్ స్వామి డిమాండ్ చేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మరొక్కసారి ప్రజలను మోసం చేయడనికి ఊరికి 20 రేషన్ కార్డు లిస్టు ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా పాలన అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేవరకు ప్రజల కోసం పోరాటతామని ఉప్పర్ స్వామి అన్నారు.

## ఘనంగా నిర్వహించిన భేటీ బచావో భేటీ పడవో దశాబ్ద వేడుకలు



కల్హే ర్. 22. జనవరి. ప్రజా జ్యోతి

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో దాశబ్ద వేడుకల కార్యక్రమం బుధవారం నారాయణఖేడ్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో విద్యార్థులచే బైక్ ర్యాలీ మరియు ప్రతిజ్ఞ, సంతకాల సేకరణ, కల్చరర్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా మహిళా సంక్షేమ శాఖ మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ బి.యాదగిరి మాట్లాడుతూ. బాలల హక్కులు మరియు చట్టాలను మరియు బాల్యవివాహాలు ,బాలల అక్రమ రవాణా ,హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు. చదువుతోపాటు బాల బాలికలకు అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి అవసరం అని సూచించారు. నారాయణఖేడ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జామున మరియు మంజుల మాట్లాడుతూ.. బాలికల విద్య మరియు మహిళా సమానత్వ మరియు మహిళా సాధికారత గురించి అన్ని రంగాలలో బాలికలు ముందు వుండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ స్పెషలిస్ట్ పి నర్సింలు, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, కళాశాల కరస్పాండెంట్ ఈ.కిరణ్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## రావి, బాదం ఆకు ల పై సుభాష్ చంద్రబోస్ చిత్రం



కల్వ్ ర్. 22. జనవరి. ప్రజా జ్యోతి

స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని రావి, బాదం ఆకుపై సుభాష్ చంద్రబోస్ చిత్రం గీసి నారాయణఖేడ్ కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేతాజీ సుభాష్ చంద్ర బోస్, "మీ రక్తాన్ని నాకు ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న మాటలు, బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం పోరాటంలో ఆయుధాలను చేపట్టేందుకు అసంఖ్యాక భారతీయ యువకులను ప్రేరేపించా యన్నారు. నేతాజీ భారత విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 23న, భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాస్ చంద్రబోస్ పాత్రను గౌరవిం చేందుకు దేశవ్యాప్తంగా సుభాస్ చంద్రబోస్ పుట్టినరోజును జరుపుకుంటారన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**- చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్**




చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో మోడల్ స్కూల్ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, వివేకానంద స్కూల్,శ్రీ సాయి చైతన్య స్కూల్ విద్యార్థులు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ భూపాల్ శ్రీధర్,మండల విద్యాధికారి పురం దాస్ పాల్గొని వారు మాట్లాడుతూ.. వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ చందర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు మెహర్నిషా బేగం, శ్రీనివాస్ గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి





**-హెల్మెట్ ధరించడం ప్రాణానికి రక్షణ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**-రోడ్డు భద్రత అందరి బాధ్యత జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్**

నాగర్ కర్నూల్, జనవరి 22 ప్రజా జ్యోతి

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాధావత్,జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కలెక్టర్ జెండా ఊపిరి ప్రారంభించారు.పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త పై అవగాహన కల్పించిన అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు విద్యార్థిని, విద్యార్థులు, పోలీసులు పట్టణ ప్రజలు రోడ్డు భద్రత నియమాల కు సంబంధించిన ప్ల కార్డులు పట్టుకుని అంబేద్కర్ చౌక వరకు ర్యాలీని కొనసాగించారు.విద్యార్థిని విద్యార్థులు ప్రమాదాల నివారణ కు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను వరికట్టండి"" హెల్మెట్ ధరించడం మన ప్రాణానికి రక్షణ" వంటి నినాదాలు చేస్తూ రహదారి గుండా ముందుకు సాగారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాత్సవాల్లో 2025 జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత సమిష్టి బాధ్యత అని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని,రోడ్డు భద్రత అనేది మనందరి బాధ్యత అని రోడ్డు పై వాహనం నడుపుతున్నప్పుడు లేదా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండడం చాలా ముఖ్యమని మోటార్ సైకిల్ మీద ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపరాదని ఓవర్ స్పీడింగ్, చేయరాదని తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ ధరించడం గురించి వివరించాలని అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్ లాంటి కార్యకలాపాల నివారణకు చర్యలు చేపడుతున్నామని,ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా మరణాలను తగ్గించవచ్చని, పోలీసు సిబ్బంది నిరంతరం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారన్నారు. అనంతరం రహదారి భద్రతకు సంబంధించిన గో డపత్రికను జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు సి.హెచ్. రామేశ్వర్, ఆర్టిఓ బాలు,డీఎస్పీ శ్రీనివాస్,ఆర్టీసీ డిపో మేనేజర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతా కార్యక్రమంలో పిఎసి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి,జనవరి 22 (ప్రజాజ్యోతి):

కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగాహన ర్యాలీ లో కొండాపూర్ ఆర్ టి ఏ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎం ఈ ఓ వెంకటయ్య, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...రహదారి భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత పై అవగహన కలిగి ఉండాలని ,రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు చదువుకునే వయసులో రోడ్డు భద్రత అవగహన అంశాలు బోధిస్తే భవిష్యత్తులో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిమాయలు పాటిస్తారు అని, ద్విచక్ర వాహానాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద మీ కుటుంబం ఎదురుచూస్తుంది అనే విషయం గుర్తించుకోవలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మద్యం తాగి వాహనాలు నడిపి మీ కుటుంబానికి నష్టం చేయవద్దు అని, మిమ్మల్ని చైతన్యం చేయడానికే ఈ రోడ్డు భద్రత మాసోత్సవం అవగహన ర్యాలీ నిర్వహించడం జరిగినది అని, డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించి నిర్దేశించిన వేగం మించకుండా వాహనాలను నడపాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి అనగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుంది అని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహన దారులు మాత్రమే వాహనాలను నడపాలన్నారు. ద్విచక్రవాహనం నడిపే వారు విధిగా హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లు నడిపే వారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచు కోవలన్నారు. ఇలాంటి అవగహన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియ చేయడం మన బాధ్యత అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, నర్సింహా సాగర్, సత్యం గౌడ్, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ నమోదు కార్యక్రమం పై ప్రజలందరికి అవగాహన కల్పించాలి జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్

సంగారెడ్డి ,జనవరి 22, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి

జిల్లా లోని ప్రతి పౌరుడు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఓటరు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులపై అవగాహన Nothing like voting / Vote for sure పేరుతో ఓటరు చైతన్య ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రచార రథం ద్వారా ప్రజలందరికి ఓటు హక్కు విలువను గుర్తుచేసి, ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవడంలో ఉన్న ప్రాధాన్యతను ప్రజలకు వివరించనున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనది. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సమాజాభివృద్ధి కి తోడ్పాటును అందించాలని అన్నారు . ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన పెంచి, ఓటరుగా పేరును నమోదు చేసుకోవడంలో ఉత్సాహాన్ని కలిగించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ప్రచార రథం జనవరి 22 నుండి జనవరి 25 వరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో తిరుగుతుంది అన్నారు.ఈ నాలుగు రోజుల్లో ప్రచార రథంతో పాటు తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజలలో ఓటు హక్కు గురించి అవగాహన పెంచడం కోసం ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు . ఈ నెల 25 న, 15 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని అదనపు కలెక్టర్లు పిలుపునిచ్చారు. జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు లేదా సమాచారం కావాలనుకుంటే, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేసి వివరాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. ఓటు ఒక పౌరుని హక్కు మాత్రమే కాదు, అది బాధ్యత కూడా. అందరూ చైతన్యవంతులై తమ పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు .ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , ఏ ఓ పరమేష్ , ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఆంటోని ,టీఎస్ ఎస్ కళాకారులు ,సంబంధిత అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .




# జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక చర్యలు

– మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

మేడిపల్లి (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రములోని జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రజాపాలన వచ్చాకా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సమాజంలో నాలుగో స్తంభమైన మీడియాకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.జర్నలిస్టుల ఆరోగ్య భద్రత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ప్రెస్ అధ్యక్షుడు కల్కూరి ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి గడ్డమీది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాం రెడ్డి బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి.కోశాధికారి ఎన్ రాము యాదవ్ , డైరీ కమిటీ కన్వీనర్ వి.సుందర్, కార్పొరేటర్లు, క్లబ్ కార్యవర్గ సభ్యులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ

– ప్రభుత్వ పాఠశాలలో సొంత నిధులతో స్పోర్ట్స్ డ్రెస్ షూ పంపిణీ చేసిన సామ రంగారెడ్డి

చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):




విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులకు పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దాత సామ రంగారెడ్డి ఆర్థిక సౌజన్యంతో పాఠశాల అభివృద్ధి కమిటీ సమక్షంలో స్పోర్ట్స్ డ్రెస్ షూ టై బెల్టులు ఐడికార్డ్స్ ను రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు.విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. స్కూల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. అక్షయపాత్ర వద్దని సొంత ఖర్చులతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని గుర్తు చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల అభివృద్ధి కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు కరికే శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, సామ విట్టల్ రెడ్డి, సామ కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, కరికే మాణిక్యం, మాజీ సర్పంచ్ శ్యాములయ్య, జంగయ్య గౌడ్, సామ రాజిరెడ్డి, బుచ్చయ్య గౌడ్, శివయ్య, మల్ రెడ్డి, శ్రీనివాస్, మాణిక్యం, ఎదిరే శ్రీశైలం, సత్యం, ప్రధానోపాధ్యాయులు రాములు, గ్రామస్తులు యువకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న జేఎన్‌టీయూహెచ్ ఎగ్జామినేషన్ విభాగం అధికారులపై చర్యలు తీసుకోవాలి



కూకట్ పల్లి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :

జేఎన్‌టీయూహెచ్ పరీక్షా విభాగంపై పరీక్షల్లో పాస్ చెయ్యడం కోసం సబ్జెక్టుకు లక్ష రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నిరసన వ్యక్తం చేస్తూ దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఎన్టీయూహెచ్ పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ, "ఇటీవలి కాలంలో అనేక విషయాల్లో జేఎన్‌టీయూహెచ్ ప్రతిష్ఠకు గండిపడటాన్ని చూడటం చాలా బాధాకరం. ఈ విషయంపై పూర్తిగా విచారణ జరిపి అక్రమాలకు పాల్పడినవారిపై తగిన చర్యలు తీసుకొని ఇంకొకసారి యూనివర్సిటీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఇంతకు ముందు అడిషనల్ కంట్రోలర్ గా ఉన్న వ్యక్తినే ఇప్పుడు ఇంచార్జ్ కంట్రోలర్ గా నియమించారని, దీని వల్ల సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశం ఉందని, ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు సానుకూలంగా స్పందించి ఈ ఆరోపణలపై విచారణ చేసి ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ యూనివర్సిటీస్ కో-కన్వీనర్ నాగరాజ్, రాష్ట్ర కార్యసమితి సభ్యుడు పూజిత్, జేఎన్‌టీయూహెచ్ అధ్యక్షుడు శ్రీరామ్, కార్యదర్శి శివమణి, లేఖజ్, రిషి, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతాయి

– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందు తాయి అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇల్లు పై అధికారులు నిర్వహి స్తున్న సర్వే విధానం పై ఆయన బుధవారం స్థానిక నాయకులతో కలిసి బోయినపల్లి డివిజన్ లో పర్యటించారు. సర్వే జరిగిన తీరు పై ఆయన దరఖాస్తుదారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుంది అన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ కార్యక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కారు ప్రతినిత్యం మానిటరింగ్ చేస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన పాపాలు పోలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మల్లికార్జున్ యాదవ్, అంజత్, ముస్తఫా, షహేన్షా, అస్లాం, షఫీ, అష్టర్, శ్రావణి, సభ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ 24న ప్రారంభం

**- కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గంలో కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 24 న ప్రారంభమై 26వ డేట్ ముగుస్తాయి. రమ్య గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గ్రౌండ్ పర్యవేక్షణలో భాగంగా వాలీబాల్ ఆడుతూ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులతో కాసేపు సరదాగా గడిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, విట్టల్ రెడ్డి, రఘు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అధ్యక్షురాలు సంధ్యారాణి, పొన్నం రజిత, ఏఎంసీ వైస్ చైర్మన్, రేష్మ, మేకల మైఖేల్, మస్తాన్ రెడ్డి, సునీల్ యాదవ్, కొండల్ రెడ్డి, శివ చౌదరి, ముస్తఫా, నయన్ బాయ్, అల్లావుద్దీన్, అశోక్, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, నాయకులు, నాయకురాలు, క్రీడాకారులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సభ విజయవంతం

**నూతన కమిటీ నియామక పత్రాలను అందజేసిన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్**



**బాలానగర్, జనవరి 22 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాసాని వీరేశ్ ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ బాలానగర్ డివిజన్ ముదిరాజ్ నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మేకల శారద, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు బి.మాలతి, నాంపల్లి అధ్యక్షులు ఆర్. సాయిలు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్, ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, చిలుకూరు హరిచందు, పంజా రాంచందర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య, మహంకాళి శివశంకర్, కుక్కల రమేష్, కుక్కల రాజు పటేల్, ఎడ్ల మోహన్ రెడ్డి, నూతన ముదిరాజ్ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో ముదిరాజ్ కులస్థులు, యువకులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి కౌన్సిలర్ అనిత సుధాకర్ రెడ్డి

**కీసర/జనవరి/22(ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన నూతన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేయుట నిమిత్తం ప్రభుత్వం వారి ఆదేశానుసారం బుధవారం నాగారం పురపాలక సంఘం పరిధిలో వార్డు సభలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నాగారం 9వవార్డులో విజయపురి కాలనీ వెల్ఫేర్ కార్యాలయ ప్రాంగణం లో వార్డు సభను స్థానిక కౌన్సిలర్ శ్రీమతి కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్ష పాతం లేకుండ ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ ఇంజినీర్ సుదర్శనం రఘు,వార్డు ఆఫీసర్ లక్ష్మి,బిల్ కలెక్టర్ లు బిక్షపతి, సబితా, అనిల్, విజయపురి కాలనీ



అధ్యక్షులు సత్యంరాజు,బాపూజీ నగర్ కాలనీ అధ్యక్షులు యాకయ్య, శాంతి నగర్ కాలనీ అధ్యక్షులు నర్సింహా, రజిత, జ్ఞానేశ్వరి,చండి శ్రీనివాస్, సుజాత, నవ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు

## కొంపల్లి వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి : ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జనవరి 22(ప్రజా జ్యోతి )**
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కొంపల్లి మున్సిపాలిటీ ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తోడ్పాటు నందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించి ప్రత్యేక నిధులతో వారి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని అన్నారు. కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ



వడ్డెర సంఘం సభ్యులు వల్లెపు అంజయ్య, మంజల వెంకయ్య, వల్లెపు మహేష్, బోసు సుధాకర్, కే.స్వామి, ఎస్.వెంకటేష్, ఓ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి ప్రాణాలను కాపాడుకోండి..

**- షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్సై రవీందర్ నాయక్..**
**- "అ అంటే అమ్మంటూ" పాట పాడి అలరించిన ఎస్ఐ రవీందర్ నాయక్**

**నందిగామ, జనవరి 22(ప్రజాజ్యోతి)**
జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విశ్వ భారతి జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిస్తూ... లైసెన్సు పొందని వారు బైక్స్ కానీ ఫోర్ వీలర్స్ కానీ నడపడం చట్ట విరుద్ధమని.. ఎంతోమంది యువకులు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా మృత్యువాత పడుతున్నారని. దీనివల్ల వారి తల్లిదండ్రులు మానసికక్షోభకు గురవ్వడంతోపాటు... ఎన్నో కుటుంబాలు ఈ రోడ్ యాక్సిడెంట్ ద్వారా వీధిన పడుతున్నాయని.. ముఖ్యంగా సీట్ బెల్ట్ హెల్మెట్ లాంటివి లేకుండా డ్రైవింగ్ చేయవద్దని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా వారి మనుగడ సాఫీగా కొనసాగుతుందని స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రవీంద్ర నాయక్ అన్నారు. పాట పాడి అలరించిన ఎస్సై ఈ కార్యక్రమంలో సందర్భంగా ఎస్సై రవీందర్ నాయక్ అ అంటే అమ్మే కదరా అంటూ పాడిన పాట విద్యార్థులను



ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించిన ఎస్సై రవీందర్ నాయక్ తనలోని కళాకారుడుని విద్యార్థులకు పరిచయం చేశారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాడిన పాట ఆకట్టుకోవడంతో విద్యార్థులు చప్పట్లతో వర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్... యాజమాన్య బృందం పార్థసారథి.. క్రిష్ణయ్య .. శివరాములు... మరియు ఉపన్యాస బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంచార పశు వైద్య సేవలను వినియోగించుకోవాలి

**- ఎంవిసి రాష్ట్ర ప్రాజెక్టు అధికారి భగీష్ మిశ్రా**

**చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):**
పాడి రైతులు సంచార పశు వైద్య సేవలను వినియోగించుకోవాలని ఎంవిసి ప్రాజెక్టు అధికారి భగీస్ మిశ్రా సూచించారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో సంచార పశు వైద్య సేవల వాహనాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గం లోని పశు పోషకులు సంచార వాహనాన్ని సద్వినియోగం చేసుకోని పశువుల ఆరోగ్యాన్ని పశుసంపదను పెంచుకోవాలని కోరారు.



మందుల కొరత లేకుండా చూసుకోవాలని రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంచార పశు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, డిస్టిక్ ఇన్చార్జి రాజబాబు, ఎంవిసి సిబ్బంది డాక్టర్ మనీషా, రాజు సిబ్బంది అన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

శంకర్ పల్లి జనవరి 22 (ప్రజా జ్యోతి)

ప్రజా పాలన గ్రామసభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు పేర్కొన్నారు. శంకర్పల్లి మండలం మోకిల తండాలో బుధవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం నాలుగు పథకాలను 26 జనవరి నుంచి అమల్లోకి తీసుకువస్తుందని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్య మక్కా కార్యక్రమాలకు సంబంధించిన లబ్ధిదారులను గుర్తించడమే భాగంగా లబ్ధిదారుల జాబితాను తయారుచేసి గ్రామసభ ఆమోదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే రైతు భరోసా పథకంలో సాగుకు పనికిరాని భూములను గుర్తించి వాటిని గ్రామసభ ఆమోదించడం ద్వారా వారికి రాబోయే రోజుల్లో రైతు భరోసా నిధులు కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారు వారికి మంజూరు కానట్లయితే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని విచారణ జరిపి వారికి తలలో మంజూరు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నట్లయితే వారికి సంవత్సరానికి 12000 అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ



సభ్యుడు బాబు నాయక్ మాట్లాడుతూ మోకిలా పేరు మీద విల్లాస్ వెంచర్స్ వివిధ పైన పేర్లను తొలగించి మోకిలా తాండ రెవెన్యూ ఉన్న వాటికి మోకిలా తాండ పేరు పెట్టే విధంగా చెయ్యాలని అధికారులకు తెలియజేశాడు గ్రామంలో గ్రామంలో సమస్యలను కూడా సందర్శించి వాటిని కూడా పూర్తి చేయాలని కోరారు ప్రజాపాలన ను అందరికీ అర్థం అయ్యే విధంగా తెలిపారు సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్ బాబు ఎంపీడీవో వెంకయ్య గౌడ్ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో 12 గ్రామాలను చేర్చాలి

**– చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తేలి అనంత్ రెడ్డి**

చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):

12 గ్రామాలతో కూడిన మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని చేవెళ్ల మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అత్తేలి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... మా గ్రామాలను మున్సిపాలిటీలో కలపొద్దు బాబో అంటూ ప్రజలు అంటున్న వారి అభిప్రాయాలను సేకరించకుండా కొన్ని గ్రామాలను మున్సిపాలిటీలో చేర్చడం తగదు అన్నారు. రాజకీయ స్వలాభాల కోసమే చేవెళ్ల మున్సిపాలిటీగా ఏర్పాటుచేసి కొన్ని గ్రామాలను మాత్రమే కలిపి మిగిలిన గ్రామాలను వదిలి పెట్టడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. మొదట చేవెళ్ల మున్సిపాలిటీ 12 గ్రామాలను కలుపుకొని మున్సిపాలిటీ ఏర్పాటు జరుగుతుందని తెలిపినప్పటికీ 8 గ్రామాలతో మున్సిపాలిటీ ఏర్పాటు చేయటం ఏమిటని ప్రశ్నించారు. కొన్ని గ్రామాలు పట్టణీకరణకు అనువుగా లేవని వ్యవసాయ ఆధారిత గ్రామాలుగా ఉన్నాయన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఇష్టానుసారంగా చేవెళ్ల మున్సిపాలిటీని ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపించారు. చేవెళ్ల రెవెన్యూకు ఆనుకొని ఉన్న చిన్న గ్రామ పంచాయతీలను వదిలిపెట్టి చేవెళ్ల రెవెన్యూకు దూరంగా ఉన్న గ్రామాలను కలిపి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.చేవెళ్ల



మండల పరిధిలోని కందవాడ గ్రామ రెవెన్యూ లో టైర్ల కంపెనీ జడ్పర్ల ఎమ్మెల్యే అల్లుని కంపెనీ ఉండటంతోనే ఆ గ్రామాన్ని కలపకుండా వదిలి పెట్టారని ఆరోపించారు. ఢిల్లీ కేంద్రంగా చేవెళ్ల మున్సిపాలిటీ రాజకీయాలు జరుగుతున్నాయని అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ 27 వేల జనాభాతో ఏర్పాటు చేస్తే చేవెళ్ల మున్సిపాలిటీని 19 వెల జనాభాతో ఏర్పాటు చేయడం ఏంటని అన్నారు. శాస్త్రీయంగా అందరి ఆమోగ యోగ్యంగా మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ముస్లిం ఓట్లు ఎక్కువగా ఉన్న గ్రామాలను కలిపి మున్సిపాలిటీని ఏర్పాటు చేసి బిజెపి పార్టీకి నష్టం జరుగుతుందనే ఆలోచనతోనే నిర్ణయాలు కొనసాగుతున్నాయని తెలిపారు. బిజెపికి అన్ని వర్గాల సపోర్టు నిండుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చేగూరి ప్రవీణ్ రెడ్డి, పిసరీ శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షుడు పత్తి సత్యనారాయణ మల్గారి భార్గవ్ రెడ్డి, ప్రకాష్ , జయసింహా, హేమంత్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలతోనే సురక్షిత గమ్యస్థానాలు

- ఎంఈఓ పాండురంగారెడ్డి, ఎస్ఐ మధు
- విద్యాశాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసోత్సవాలు
- ప్ల కార్డులతో ప్రదర్శనతో విద్యార్థుల ర్యాలీ, అవగాహన
- వేగానికి ప్రాధాన్యత కాదు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

యాచారం, జనవరి 22 (ప్రజాజ్యోతి):




జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాలను బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. యాచారం జెడ్పి హైస్కూల్ కు చెందిన దాదాపు 350 మంది విద్యార్థులు హై స్కూల్ నుంచి బస్టాండ్ వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డు భద్రతపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఎంఈఓ పాండురంగారెడ్డి, ఎస్ఐ మధు మాట్లాడారు. రహదారి నియమాలు పాటించడం వల్లే ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోగలుగుతారని అన్నారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందన్నారు. హెల్మెట్లు, సీటు బెల్ట్ లు లేకుండా వాహనాలు, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. వేగానికి ఇచ్చే ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని అన్నారు. ప్రజల్లో అవగాహన కోసమే ఈ ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ, ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలం పాట పారదర్శకంగా లేకపోతే అడ్డుకుంటాం

**–జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**




కూకట్ పల్లి, జనవరి 22 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డ్ అధికారులు బడులు, గుడులు, క్రీడలు, హాస్పిటల్, పాఠశాల స్థలాలు వేలంపాటలో విక్రయి స్తామంటే అడ్డుకోక తప్పదని, హౌసింగ్ బోర్డ్ అధికారులు 10 శాతం స్థలాలను పారదర్శకంగా ప్రజలకు చూపించి అప్పగించా ల్సిందేనని కూకట్ పల్లి జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫేజ్ లో సంబంధించిన లేఅవుట్ ను డిస్ ప్లే లో పెట్టాలని, వేలం పాటలో స్థలాలను పాడుకునే వారికి హెచ్చరిక – పారదర్శకంగా లేని స్థలాలు వేలం పాటలో కొనుగోలు చేసినా ఒక ఇటుక కూడా పెట్టనీయమని ఇది గమనించాల్సిన విషయమ న్నారు. హౌసింగ్ బోర్డ్ అధికారులు నియమ నిబంధనలు పాటించ కుండా స్థలాలను విక్రయిస్తుంటే ప్రజల తరపున పోరాడ దానికి, వేలం పాటను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉండాలని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులకు సూచించారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**– 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు**



చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):

నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనాలకు చలాన్లు విధించి నెంబర్ ప్లేట్లు వేయించి కేసులు నమోదు చేశామన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. నెంబర్ ప్లేట్ లేకపోయిన నెంబర్ సరిగా కనిపించని వాహనాలను సీజ్ చేస్తామని వాహన దారులను హెచ్చరించారు. నేటి నుండి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు. మండల ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి వాహనానికి స్పష్టంగా నెంబర్ ప్లేట్ కనపడేలా వాహనానికి అమర్చు కోవాలని సీఐ భూపాల్ శ్రీధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని సాకారం చేసుకోవాలి

- హెచ్ఎం నరసింహ
- జడ్పీ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన
- విద్యార్థులు ఎప్పటికప్పుడు ప్రతిభకు పదును పెట్టాలి

**యాచారం, జనవరి 22 (ప్రజాజ్యోతి) :**

విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యాలు నెరవేరేలా నిరంతరం కృషి చేయాలని హెచ్ఎం నరసింహ అన్నారు. బుధవారం యాచారం జడ్పీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్ గా, టీచర్లుగా, పిజికల్ డైరెక్టర్లుగా, రాజకీయ నాయకులుగా అత్యద్భుతంగా పాత్రలు పోషించి తమ విధులు నిర్వర్తించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం నరసింహ మాట్లాడారు. బావి భారతాన్ని నిర్మించేది ఈనాటి బాలలే అన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ ప్రతిభకు పదును పెట్టాలని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తాము మారుతుండాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడమే ఉపాధ్యాయునికి లక్ష్యం కావాల న్నారు. తాము నిర్వర్తించిన పాత్రల్లో కష్టనష్టాలు అర్థమయ్యాయి అని విద్యార్థులు అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అనంద్ జోసెఫ్, గోవర్ధన్ చారి, గోపాల్, జగదీశ్, సీతారాం, లక్ష్మయ్య, భోజయ్య, మల్లేష్, శ్రీదేవీ, నీరజ, విజయ కుమారి ఇతర టీచర్లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ

**చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):**

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్థానిక ఎమ్మార్వో కృష్ణయ్యతో కలిసి ఆర్డీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులు ఎంపిక నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఈ పథకాలకు అర్హులను సర్వేల ద్వారా గుర్తించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పథకాలకు దరఖాస్తు చేసుకొని వారు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పథకాలకు అర్హులైన వారి పేర్లను గ్రామసభలో ప్రజల సమక్షంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో ముందడుగు సంక్షేమ పథకాలు పై స్పష్టత




- సంక్షేమ పథకాలకు అపోహలు ఉండవు అర్హులందరికీ లబ్ది
- సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్

**నందిగామ, జనవరి 22(ప్రజాజ్యోతి):**

సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ కౌన్సిలర్ వీరమని హేమా దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మందోనిబాఇ మైసమ్మ ఆలయం వద్ద ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం వార్డ్ కౌన్సిలర్ వీరమోని హేమా దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ది దారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కుల గణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇంతే కాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలు చుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగు తుంది. అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూ రుస్తాం. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దని అన్నారు. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరం తర ప్రక్రియ అన్నారు. అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మేనేజర్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత సాయి తేజశ్వర్, శివకుమార్ గౌడ్, ముక్తార్, మిథున్, ఎల్ఐసి శేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## మాసనపల్లి. కల్వేర్ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చిన పోలీస్ సిబ్బంది..

- సి. ఐ.చంద్రశేఖర్ రెడ్డి



**కల్హే ర్. 22. జనవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ మండలం నుంచి మాసంపల్లి వరకు మోకాళ్లవరకు ఏర్పడిన గుంతలను రోడ్ భద్రత ఉత్సవాల సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి. ఎస్సై వెంకటేశ. ఆధ్వర్యంలో. రోడ్డుపై ఏర్పడిన మొరం వేసి పూడ్చి వేయడం జరిగింది. రహదారిపై వచ్చే పోయే ద్విచక్ర వాహనదారులు. భారీ వాహనంలో. పరిసర ప్రాంతాలలో చెరుకు పండించే రైతులు అసౌకర్యం గా ఉన్న రోడ్డను మరమ్మతు చేయడం మంచి శుభ పరిణామం అని. పోలీస్ శాఖ సిబ్బందికి పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుచున్నారు.

## ప్రజా పాలన గ్రామసభ ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



**శంకర్ పల్లి జనవరి 22( ప్రజా జ్యోతి )**

గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అధికారి బాలకృష్ణ, తెలిపారు. గ్రామంలో ఎవరైనా దరఖాస్తులు లేని వారు తిరిగి మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,ఐకార్యదర్శులు రమ్య కృష్ణ, ప్రమీల, పుష్పలత, మహిళలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడిగా "సుజీవన్ వావిలాల"

**నందిగామ, జనవరి 22(ప్రజాజ్యోతి):**



షాద్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ యువ నాయకుడు సుజీవన్ వావిలాల ఎన్నిక య్యారు. బ్రాహ్మణ పరిషత్ సంఘంలో కీలక నాయకుడిగా పరిగణిస్తున్న సుజీవన్ వావిలాల మంచి అనుభవం గల నాయకుడు. సమకాలిక సామాజిక రాజకీయాల్లో సుజీవన్ ది అందెవేసిన చేయి. రాజకీయ పలుకుబడి కలిగిన సుజీవన్ బ్రాహ్మణ సంఘం కోసం కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తారనే విశ్వాసంతో పట్టణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడిగా అవకాశం లభించింది. సామాజిక సేవలతో పాటు ఆధ్యాత్మిక చింతన, అదేవిధంగా గాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బ్రాహ్మణ పరిషత్ పట్టణ అధ్యక్షుడిగా సుజీవన్ వావిలాల ఎంపిక పట్ల పలువురు హర్షం ప్రకటిస్తున్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- సిపిఎం మండల కమిటీ సభ్యులు విప్లవ్ కుమార్**
**- మహాసభల జయప్రదానికై ఇంటింటా ఫండ్ క్యాంపెయిన్**
**ప్రజా సమస్యల కోసం సిపిఎం నిరంతరం పనిచేస్తుంది**



**యాచారం, జనవరి 22 (ప్రజాజ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. ఈనెల 25 నుంచి సంగారెడ్డి లో జరగనున్న సిపిఎం 4వ రాష్ట్ర మహాసభల జయప్రదానికై బుధవారం కొత్తపల్లిలో ఇంటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తూనే ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. అనంతరం విప్లవ్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసేది సిపిఎం పార్టీ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాల విధానాలను ప్రతిఘటించేలా త్వరలోనే ఉద్యమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఫార్మాసిటీ, గ్రీన్ సిటీ రోడ్డు బాధిత రైతులందరికీ సిపిఎం అండగా ఉంటుందన్నారు. మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభల్లో సిపిఎం శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శిలు పోలె శివ, గుడ్ల జంగయ్య, శాఖ సభ్యులు, కొండాపురం శివ, కావలి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న పేదలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయం చేస్తుంది

**- ధీమా వ్యక్తం చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ**




**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తనదైన శైలిలో ప్రజా పాలన అందిస్తూ తెలంగాణ ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేసుకుంటున్నారని,రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు తప్పకుండా అందజేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ ధీమా వ్యక్తం చేశారు.సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలందరూ కుంట్లూరు భూదాన భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొని నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో భూదాన్ భూమిలో పేద ప్రజలతో కలిసి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అధ్యక్షతన రెండవ వార్షిక సభ వేదిక ఏర్పాటు చేశారు.అనంతరం సిపిఐ నాయకులు భూదాను భూమిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి నిరుపేద మహిళలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభా ప్రాంగణం జన సంద్రాన్ని తలపించింది. తెలంగాణ ప్రభుత్వం తమకు ఇళ్ల పట్టాలు అందించే వరకు తమ భూ పోరాటం కొనసాగుతుందని మహిళలు పెద్ద పెట్టున నినదించడంతో సభా ప్రాంగణం మారుమోగిపోయింది. మహిళలనుండి విశేష స్పందన రావడంతో సిపిఐ నాయకులు రెట్టించిన ఉత్సాహంతో తమ ప్రసంగాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా ఈటి నరసింహ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం చేయడంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదని, భూదాన భూమిలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో 100 ఎకరాల భూమిలో భూ పోరాటం చేసి చరిత్రలో నిలిపిన ఘనత రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 నిరుపేదలకే దక్కుతుందన్నారు.100 ఎకరాల భూ పోరాటం రాష్ట్ర రాజకీయాలను కదిలించే శక్తిని తీసుకువచ్చిందన్నారు. భూ పోరాటంతో ఎర్ర సైన్యాన్ని సైనికులను తయారుచేసిన ఈ గడ్డకు లాల్ సలాం చెబుతున్నానన్నారు. ఎండకు వానకు చలికి తట్టుకుంటూ మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్ల సౌకర్యం లేకపోయినా భూ పోరాటాన్ని కొనసాగిస్తున్న నిరుపేదలకే ఈ ఘనత దక్కుతుందన్నారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు దక్కేవరకు భూ పోరాటం ఆగదని అన్నారు. భూ పోరాట గడ్డపై అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, పేదల దగ్గర సిపిఐ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారంటూ భూస్వాములు అసత్యపు ఆరోపణలు చేస్తూ భూ పోరాటాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్రలు పన్నుతున్నారని, ఎన్ని అడ్డంకులు అవంతరాలు ఎదురైన భూ పోరాటాన్ని విజయవంతం చేస్తామన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పల్లె నర్సింహ తన ఆటపాటలతో మహిళలను ఉత్సాహపరిచారు,భూ పోరాటంలో పాల్గొంటున్న మహిళలు సైతం కోలాటాలు ఆడుతూ సభకు రెట్టింపు ఉత్సాహాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సిపిఐ జిల్లా నాయకులు శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్,సిపిఐ యువ నాయకులు శ్రీమాన్,కేతరాజు నరసింహ,వేణుగోపాల చారి, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కాటి అరుణ, శ్రీదేవి, సుజాత,వినోద్ నాయక్, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కు సన్మానం

**సంగారెడ్డి జనవరి 22 (ప్రజా జ్యోతి)**

రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సామెత వీరభద్రేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమన్న ను మరియు రేషన్ డీలర్ బక్కప్పకు జంబిగి గ్రామ నాయకులు బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీకాంత్,పాండు, శ్రీశైలం, విట్టల్ రెడ్డి, శ్రీనివాస్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరం..!

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**నందిగామ, జనవరి 22(ప్రజాజ్యోతి):**

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన పాలకొండ నందంకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, నవపేట రవీంద్ర గౌడ్, చాకలి నరసింహ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్

**- గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 22( ప్రజా జ్యోతి )**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని,ఆపద సమయంలో ఆపద్బాంధవుగా నిలుస్తుందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం గండి చెరువు గ్రామానికి చెందిన దుర్గమ్మ అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆశ్రయించగా ఆయన పెద్ద మనసుతో హాస్పిటల్ సంబంధించిన బిల్లును జత చేసి బీద కుటుంబానికి చెందిన దుర్గమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 46 వేల రూపాయలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన చెక్కును జక్క సంజీవరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, గండి చెరువు బ్యాంకు డైరెక్టర్ జక్కా కృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించడం జరిగింది.

# బాలానగర్ ఎక్సైజ్ కార్యాలయంలో నేడు వాహనాల వేలం పాట

**- ఆసక్తి గల ఎవరైనా వేలంపాటలో పాల్గొనవచ్చు... ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్**

బాలానగర్, జనవరి 22 (ప్రజా జ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ ఎక్సైజ్ కార్యాలయం లో పట్టుబడ్డ వాహనాలకు వేలం వేయనున్నట్లు బాలానగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి ఫయాజుద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ బాలానగర్ పరిధిలో వివిధ తనిఖీలలోఎన్ డి పి ఎస్ కేసులలో పట్టుబడిన వాహనాలను (ద్విచక్ర వాహనాలు, కార్లు) 40ను జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, ఏపీ ఈ ఎస్ మేడ్చల్ కే. మాధవయ్య ఆధ్వర్యంలో నేడు 11 గంటల నుండి బాలానగర్ స్టేషన్ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.2 వేలను తమ గుర్తింపు కార్డును తీసుకుని రావాలని అన్నారు. మరిన్ని వివరాలకు ఎక్సైజ్ ఎస్సై వేణు కుమార్ 871265873,9492460840, 99666 36967 ఈ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అర్హులందరికీ లబ్ధి

అబ్దుల్లాపూర్మెట్ జనవరి 22 (ప్రజా జ్యోతి )



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు అందుతాయని టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, 21వ వార్డు కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకొని ప్రజలు మళ్లీ దరఖాస్తుల స్వీకరణ కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొంది స్తుందన్నారు. 21 వార్డులో 50 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల జాబితాను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఈ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళం మధ్య కొనసాగుతున్న గ్రామ సభలు

**- ఆరు గ్యారంటీలు,రేషన్ కార్డుల కోసం నిలదీతలు.**

ప్రజా జ్యోతి నర్వ మండలం,జనవరి - 22



ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది. నర్వ మండలం కల్వాల గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇండ్ల జాబితా లో పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు. రాయి కోడ్, కొత్తపల్లి గ్రామాల్లో కూడా ఇండ్లు,రేషన్ కార్డులలో పేర్లు,కొత్త రేషన్ కార్డులు రాలేదని గ్రామసభలో ఆరు గ్యారెంటీలపై అధికారులను నిలదీశారు.

# మూడు రోజుల ఎన్ సిడి ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్

- **374 మంది ప్రతినిధులతో ఘనంగా కాన్ఫరెన్స్ నిర్వహణ**
- **ఒక విజ్ఞాన వేదికగా మారిన హైదరాబాదు**
- **ప్రొఫెసర్ పటాన్ ఉమరా?న్ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ నిర్వహణ**
- **పలు రాష్ట్రాల ఉపాధ్యాయులకు సత్కారం**
- **లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేత**




హైదరాబాద్ జనవరి 22 (ప్రజా జ్యోతి) : ఎన్ సి డి ఇండియా మూడు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 25 చాలా చక్కగా 374 మంది ప్రతినిధులతో ఒక విజ్ఞాన వేదికగా మారింది ఈ కాన్ఫరెన్స్ను హైదరాబాదులో ఎన్సీడీ ఏపీ అండ్ తెలంగాణ సంస్థలు కలిసి దాని ప్రెసిడెంట్ అయినటువంటి ప్రొఫెసర్ పటాన్ ఉమరా?న్ గారి ఆధ్వర్యంలో 32 ఓరల్ సైంటిఫిక్ రీసెర్చ్ పేపర్స్ ను దేశ నలుమూలల నుండి విచ్చేసిన బధిర విద్యావేత్తలు ఎంతో పరిశోధన చేసి ఆ విషయాలను చర్చోప చర్చలు జరిపారు అదే విధముగా 22 పోస్టల్ ప్రజెంటేషన్స్ బదురుల ప్రత్యేక విద్యా విధానం లందు కావాల్సిన మార్పు చేర్పుల గురించి విద్యావేత్తలు చదువుతున్న విద్యార్థులు ఎంఎస్సీ ఆర్డియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులచే ప్రజెంటేషన్ చేయబడినది ఈ కార్యక్రమంలో మిషన్స్ సరస్వతీ సుందరం పాండిచ్చేరి నుండి అదేవిధంగా మిసెస్ శుభోదయం మహారాష్ట్ర నుండి ఎంపిక చేసి వారికి అందజేసి వారు చేసినటువంటి దాదాపు 40 సంవత్సరాల పై చిలుకు సర్వీసును గుర్తించి చాలా ఘనంగా ఎన్సీఈడీ ఇండియా వారు సత్కారం చేయడం జరిగింది మన ఇరు రాష్ట్రాల సంబంధించిన ఎనిమిది మంది బధిర్లకు సేవ చేసిన ఉపాధ్యాయులను ఎన్సీఈడీ ఏపీ అండ్ తెలంగాణ ఘనంగా సన్మానం చేసి వారిని సత్కరించారు వారు చేసినటువంటి 30 సంవత్సరాల పై సర్వీసును గుర్తించి వారికి కూడా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందించి ఘనంగా సన్మానించారు బిక్షపతి రిటైర్డ్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ ది డే ఇతను 2010లో బెస్ట్ టీచర్ అవార్డు ను రాష్ట్రపతి నుండి పొందారు అదే విధంగా ఫ్రం నేషనల్ జాతీయ బధ్రుల సంస్థ రిటైర్డ్ టీచర్ డాక్టర్ ఆనంద జ్యోతి , ఆశ్రయ ఆకృతి మేనేజింగ్ డైరెక్టర్ డీకే బాబు, డాక్టర్, ప్రిన్సిపాల్ హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూట్ శ్యాంసుందర్ ఫౌండర్ సెక్రెటరీ బాల వికాస్ కూకట్పల్లి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ స్వీకార ఉపకార్ స్కూల్ అండ్ కాలేజ్ అదే విధంగా జే అంజయ్య ప్రిన్సిపాల్ హెచ్ కె బదురుల కళాశాల శ్రీమతి వి సత్యవతి దేవి ప్రిన్సిపాల్ మరియు శ్రీ శశిధర్ రెడ్డి హెచ్ కె బి.ఎడ్ కాలేజ్ ఫర్ ద టీచర్స్ ఆఫ్ ది డే వారికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బదులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమం చూపరులకు మొత్తం మంత్రముగ్ధులు చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో 'అందని ద్రాక్ష'గా పేద ప్రజల పథకాలు

**- అర్హతలున్నా జాబితాల్లో పేర్లు లేవని అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం**



ఘట్కేసర్, జనవరి 22 (ప్రజా జ్యోతి) : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ 9వ వార్డు ఈడబ్ల్యూఎస్ కాలనీలో ప్రజా పాలన గ్రామసభలో జనం తిరుగుబాటుతో అధికారులు అధికార పార్టీ నాయకులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ పలుగుల మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, లిస్టులో అధికార పార్టీ నాయకుల పేర్లు రావడంతో ప్రజలు ఆగ్రహంతో అధికారులను ఇందిరమ్మ కమిటీ సభ్యులను నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మమ్మల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులకె సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు వస్తారో రాని ఏం మోహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడుగుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అసమర్ధ పాలన ఎప్పుడూ చూడలేదని కనీసం పేదవారిని గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రీ ఎంక్వయిరీ చేసి లబ్ధిదారుల ఎంపిక చేయాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసుల జోక్యంతో సభను అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్లు బేతాళ నర్సింగ్ రావు, బండారి ఆంజనేయులు గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ సిఐ పరశు రాం, ఎస్సై ప్రభాకర్ రెడ్డి, నాయకులు పల్లె విజయ్ గౌడ్, ఎండి నజీర్, దేవరకొండ పద్మ రాజా చారి, అబ్బగోని మీనా ఆనంద్ గౌడ్, వీరేష్ గుప్తా, మడిపడిగే లక్ష్మయ్య, సిల్వేరు కిరణ్, బానుక నవీన్, రాజేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్ లబ్ధిదారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాకరం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ

**- తహసిల్దార్ గౌతమ్ కుమార్, ఎమ్మెల్యే కాలే యాదయ్య**



మొయినాబాద్ జనవరి 22 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని బాకరం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 4 పథకాల కోసం అడిగి సూచనలు తెలుసుకుంటున్న బాకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణపురం మహేందర్ ముదిరాజ్, ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అయినటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీలో నిమిత్తం ఎవరికైనా ఏవైనా సందేహాలు ఉన్నా ఎవరైనా పథకాల కొరకు పేర్లు నమోదు కాని ఈ నెల 21 తేది నుండి 24 వరకు అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకొని ప్రభుత్వ పథకాలలో భాగ్య స్వాములు అవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించే అర్హత కలిగిన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు,వ్యవసాయ అధికారులు,ఈ కార్యక్రమంలో బాకారం గ్రామ కార్యదర్శి ఉమామహేశ్వరి ,షాబాద్ దర్శన్, మండది చంద్రారెడ్డి, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, పట్నం రాంరెడ్డి, రేనట్ల రాజు గౌడ్, బాబన్న, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.